ప్రజాశక్తి
బుధవారం 17 సెప్టెంబర్ 2025
5
అనంతపురం

జిల్లా అభివృద్ధిపై దిశానిర్దేశం

సదస్సులో పాల్గొన్న జిల్లా ఎస్పీ, కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్ : ఏపీ సచివాలయంలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కలెక్టర్లు, ఎస్పీల సమావేశం జరిగింది. సోమవారం నాడు కలెక్టర్లతో సమావేశం జరగ్గా, మంగళవారం కలెక్టర్, ఎస్పీలు ఇద్దరితో ముఖ్యమంత్రి చర్చించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం నుంచి కలెక్టర్ ఓ.ఆనంద్, ఎస్పీ పి.జగదీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జిల్లా అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్, ఎస్పీకి దిశా నిర్దేశం చేశారు.

జెడ్పీ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

90 నిమిషాల్లో ముగించారు..!

- ◆ తూతూ మంత్రంగా జెడ్పీ..!
- ◆ అధికార పార్టీ నుంచి ఎంపీ ఒక్కరే హాజరు
- ◆ కనీస గౌరవం లేదని సభ్యుల ఆవేదన

ప్రజాశక్తి -అనంతపురం ప్రతినిధి

ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం తూతూమంత్రంగా నడిచింది. ఒకటిన్నర గంటలోపే సమావేశాన్ని మమ అనిపించారు. అధికారపార్టీ నుంచి అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ ఒక్కరే సమావేశంలో పాల్గొనగా తక్కిన ఎమ్మెల్యేలు, ఎంపిలు, మంత్రులు గైర్హాజయ్యారు. జెడ్పీటీసీ, ఎంపిపిలు అడిగిన ప్రశ్నలకు అధికారపార్టీ తరుపున ఎంపిక అంబిక ఒక్కరే సమాధానాలివ్వాల్సి వచ్చింది. ఎందుకంటే జెడ్పీలో ఎంపిపి, జెడ్పీటీసీలు అందరూ వైసిపికి చెందిన వారే ఉన్నారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ కూడా వైసిపి నుంచే ఉండటంతో ప్రభుత్వం తరుపున సమాధానం ఎంపి ఒక్కరే ఇవ్వాల్సి వచ్చింది. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన జిల్లా పరిషత్ హాలులో సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో విద్య, వైద్యం, వ్యవసాయంపై చర్చించారు.

సమావేశంలో పాల్గొన్న ఎంపిపిలు, జెడ్పీటీసీలు

జెడ్పీటీసీలకు కనీస గౌరవ లేదా..?

జెడ్పీటీసీలంటే కనీస గౌరవ లేదా అని అనంతపురం జెడ్పీటీసీ ప్రశ్నించారు. స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను అనేక పాఠశాలల్లో నిర్వహించారని, చాలా జిల్లా పరిషత్ పాఠశాలల్లో ఆ వేడుకల సందర్భంగా కనీస ప్రోటోకాల్ పాటించలేదని చెప్పారు. ప్రజాప్రతినిధి కాని వారిచేత పతాకావిష్కరణ చేయించడం ఏమిటన్నారు. దీనిపై ఎటువంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని జిల్లా విద్యాశాఖ అధికారులను ఆయన అడిగారు. దీనిపై విచారణ చేపట్టి ప్రోటోకాల్ పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని అనంతపురం జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ ఆదేశించారు.

గౌరవ వేతనం మూడు సంవత్సరాలుగా లేదు

స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులైన తమకు మూడు సంవత్సరాలుగా గౌరవ వేతనం ఇవ్వడం లేదని రొద్దం జెడ్పీటీసీ తెలిపారు. ఇస్తారో.. ఇవ్వరో అధికారులు సమాధానం చెప్పాలన్నారు. జడ్పిటిసిలు, ఎంపిటిసిలకు కూడా గౌరవ వేతనం లేదన్నారు. ఇటువంటి తరుణంలో సమావేశాలు ఏ విధంగా రావాలో చెప్పాలని ప్రశ్నించారు. జిల్లా పరిషత్ సిఇఒ స్పందిస్తూ ప్రభుత్వ స్థాయిలో ఇటీవలనే చర్చ జరిగిందని, త్వరలో ఈ వేతనాలు వచ్చే అవకాశాలున్నాయని సమాధానం చెప్పారు.

ఆర్డీటీని కాపాడాలి

ఆర్డీటీని కాపాడేందుకు ప్రభుత్వం తరుపున చర్యలు తీసుకోవాలని కంబదూరు జెడ్పీటీసీ అడిగారు. ప్రభుత్వం కాపాడే చర్యలు తీసుకుంటున్న దాఖలాలు కనిపించడం లేదని చెప్పారు. దీనిపై ఎంపి అంబికా లక్ష్మినారాయణ మాట్లాడుతూ అటువంటిదేమి లేదని ప్రభుత్వం స్థాయిలో పూర్తిస్థాయిలో కృషి చేయడం జరుగుతోందన్నారు. వారం, పది రోజుల్లోపు ఆర్డీటీ లైసెన్సు పునరుద్దణ జరుగుతుందని చెప్పారు.

అయ్యవారిపల్లి శోత్రియం భూములు కాజేత

శెట్టూరు మండలం అయ్యవారిపల్లిలో 200 ఎకరాల శోత్రియం భూములు ఎక్కడివారే కాజేస్తున్నారని శెట్టూరు జెడ్పీటీసీ ఆరోపించారు. సాగులో స్థానికులుండగా బయటి వ్యక్తులు వచ్చి రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారని తెలిపారు. దీనిపై అధికారులకు అనేకమార్లు ఫిర్యాదు చేసినా చర్యలుండటం లేదని చెప్పారు. దీనిపై ఎంపి అంబికా లక్ష్మినారాయణ మాట్లాడుతూ లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటారని చెప్పారు.

దళిత ఎంపిపి అంటే వివక్షా..?

మండలంలో మండల పరిషత్ సమావేశం తనకు తెలియకుండానే నిర్వహించాలని గుమ్మగట్ట ఎంపిపి తెలిపారు. ఇతర సమావేశాలు కూడా తనకు సమాచారం ఇవ్వడం లేదని పేర్కొన్నారు. దీనిపై తోటి సభ్యులు మద్దతుగా నిలిచారు. దళిత ప్రజాప్రతినిధి కాబట్టి ఇంతటి వివక్షా అని అడిగారు. దీనిపై జిల్లా పరిషత్ సిఇఒ స్పందిస్తూ ఆయన్ను బదిలీ చేసామని చెప్పారు. అయితే సభ్యులు దీనిపై మండిపడ్డారు. బదిలీ ఏమైనా చర్యనా అని అడిగారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం జెడ్పీ సిఇఒ స్పందిస్తూ రెండు వారాల్లోపు విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఇప్పుడూ గత పాలన తప్పిదాలే..!

- ◆ ఉద్యోగ, ఉపాధ్యాయులపై కొనసాగుతున్న నిర్లక్ష్యం ◆ విద్యా రంగంపై చిన్నచూపు
- ◆ సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన చేస్తాం ◆ రణభేరి కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-గుంతకల్లు, కళ్యాణదుర్గం టౌన్

గత ప్రభుత్వం మాదిరే ఇప్పుడు కూడా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించకుండా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని యుటిఎఫ్ నాయకులు విమర్శించారు. ఆర్థిక, విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ చేపట్టిన రణభేరి జాత మంగళవారం నాడు అనంతపురం జిల్లా గుంతకల్లుకు చేరుకుంది. గుంతకల్లు, విడపనకల్లు, వజ్రకరూరు, ఉరవకొండ, కళ్యాణదుర్గం మండలాల్లో జాతా కొనసాగింది. మంగళవారం రాత్రి అనంతపురంలో ముగిసింది. గుంతకల్లు సరోజినీ నాయుడు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో యూనియన్ జిల్లా రాష్ట్ర సహాధ్యక్షుడు సురేష్ కుమార్ జెండా ఆవిష్కరణ చేశారు. యుటిఎఫ్ జిల్లా కోశాధికారి రాఘవేంద్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు లక్ష్మీరాజా, జయ చంద్రారెడ్డి, రాష్ట్రం ఆడిట్ కమిటీ సభ్యులు రమణయ్య, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోవింద రాజులు, లింగమయ్య తదితరులు ప్రసంగించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యా రంగంపై చిన్నచూపు చూస్తూ, ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందన్నారు. గత ప్రభుత్వంలో రావాల్సిన బకాయిలతోపాటు ఈ కూటమి ప్రభుత్వం వచ్చి 15 నెలలు గడిచినా ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన ఆర్థిక బకాయిలు ఇవ్వలేదన్నారు. నాలుగు విడతల డీఏ ఇవ్వలేదన్నారు. 12వ పీఆర్సీ కమిషన్‌ను నియమించడంలోనూ నిర్లక్ష్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐఆర్ ప్రకటించాలని, గ్రాట్యుటీ, మెడికల్ రీయింబర్స్‌మెంట్, ఈహెచ్ఎస్ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆందోళనలో ఉన్నారన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా బోధనేతర పనులు ఉపాధ్యాయులతో చేయిస్తోందన్నారు. ఉపాధ్యాయుల సంఖ్యను కుదించి ఉన్న వారిపై భారం మోపడం సరికాదన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా రణభేరి జాత చేపట్టామన్నారు. జాతా ఈనెల 19 వరకు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం స్పందించి అసెంబ్లీ, క్యాబినెట్ సమావేశాల్లో చర్చించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈనెల 25న రాజధానిలో పోరాటం ఉధతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షుడు రామప్ప చౌదరి, జిల్లా కోశాధికారి రాఘవేంద్ర, పూర్వపు రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప, జిల్లా కార్యదర్శులు సంజీవ్ కుమార్, శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు రాజశేఖర్, రాజ్ కుమార్, రామాంజనేయులు, సీనియర్ నాయకులు శ్రీనివాసులు, రవిబాబు, శంకరయ్య, రామ్మోహన్, రేవన సిద్దయ్య, గిరిబాబు, కల్పన, యల్లన్న, రమేష్, శంకర్ నాయక్, రవిప్రసాద్, చిన్న రంగన్న, సుధాకర్, పెన్నయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనంతపురం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న యుటిఎఫ్ నాయకులు

కళ్యాణదుర్గంలో రణభేరి బైక్‌జాతా

అనంతలో ముగింపు

అనంతపురం జిల్లాకు సంబంధించిన రణభేరి కార్యక్రమం అనంతపురం నగరంలో మంగళవారం రాత్రి ముగిసింది. ముగింపు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డా॥గేయానంద్ పాల్గొని మద్దతు తెలిపారు. ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వంతో ఉపాధ్యాయులు తేల్చుకోవాల్సిన లెక్కలు చాలా ఉన్నాయని, ప్రభుత్వం స్పందించకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్ తెలిపారు.

ఎస్ఆర్ఐటి ఇంజినీరింగ్ కళాశాలలో

విద్యార్థిని ఆత్మహత్య

ధనలక్ష్మి(ఫైల్‌ఫొటో)

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

అనంతపురం జిల్లా బుక్కరాయ సముద్రం మండలంలోని ఎస్ఆర్ఐటి కళాశాలలో ఓ విద్యార్థిని మంగళవారం ఆత్మహత్య చేసుకుంది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... శ్రీ సత్యసాయి జిల్లా పెనుగొండ పట్టణానికి చెందిన కురువ నాగరాజు కూతురు ధనలక్ష్మి(20) ఎస్ఆర్ఐటి కళాశాలలో బీటెక్ కంప్యూటర్ సైన్స్ తృతీయ సంవత్సరం చదువుతోంది. ఎస్ఆర్ఐటి హాస్టల్‌లోనే ఉంటూ విద్యాభ్యాసం చేసేది. అందరితో కలివిడిగా ఉంటే ధనలక్ష్మి సోమవారం ఉదయం కళాశాలకు వెళ్లకుండా హాస్టల్‌లోని తన గదిలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మధ్యాహ్నం హాస్టల్ గదికి వచ్చిన తోటి విద్యార్థినులు ధనలక్ష్మి ఆత్మహత్య విషయాన్ని గుర్తించి కళాశాల అధ్యాపకులకు తెలిపారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. కాగా విద్యార్థిని ఆత్మహత్యకు కారణాలు ఏమిటన్నది తెలియాల్సి ఉంది. దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు తెలియజేస్తామని పోలీసులు తెలిపారు.

ఇఎస్ వెంకటేష్‌పై దాడికి యత్నిస్తున్న వెలుగు సిసి

వెలుగు సిసి గూండాగిరి..!

అవినీతిని ప్రశ్నించిన సిపిఎం నేతపై దాడి - ఉద్యోగి తీరుపై ప్రజాసంఘాల ఆగ్రహం

ప్రజాశక్తి-బుక్కపట్నం

మహిళా సంఘాల ఆర్థిక కార్యకలాపాల వ్యవహారంలో జరిగిన అవినీతిని ప్రశ్నించిన సిపిఎం జిల్లా నాయకునిపై వెలుగు సిసి గూండాగిరికి దిగి దాడి చేశాడు. తాను ప్రభుత్వ శాఖలో పని చేస్తున్నానన్న స్పృహ కోల్పోయి ఓ వీధి రౌడీలా ప్రవర్తించి ఏకంగా భౌతికదాడికి పాల్పడడం విస్మయానికి గురి చేస్తోంది. శ్రీ సత్యసాయి జిల్లా బుక్కపట్నం మండల కేంద్రంలో చోటు చేసుకున్న ఈ ఘటన పూర్వాపరాలు ఇలా ఉన్నాయి.... బుక్కపట్నం శ్రీ సంతోషిమాత పొదుపు సంఘంలో అవినీతి జరిగిందని ఇటీవల పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తం అయ్యాయి. ఇదే విషయంపై పలు పత్రికల్లో కథనాలు వచ్చాయి. దీనిపై సిపిఎం నాయకులు స్పందించి పీడీకి వినతిపత్రం అందజేశారు. ఇది జరుగుతుండగానే అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సంఘం సభ్యురాలు కోమల ఆమె కుటుంబ సభ్యులు సంఘంలోని ఇతర సభ్యులపై దాడికి ప్రయత్నించారు. ఈ విషయం తెలుసుకున్న సిపిఎం శ్రీసత్యసాయి జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఇఎస్.వెంకటేష్ మంగళవారం ఉదయం వెలుగు కార్యాలయానికి వెళ్లారు. అక్కడ వివరాలు అడుగుతున్న సమయంలో సీసీ రవీంద్ర, నాగరాజులు నానా దుర్భాషలాడుతూ ఒక్కసారిగా ఇఎస్.వెంకటేష్‌పై దాడి చేశారు. అకారణంగా దౌర్జన్యం చేస్తున్న ఆ అధికారులను అక్కడున్న వారు అడ్డుకున్నారు. అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తే ఇలా దాడులు చేయడం ఏమిటంటూ వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఇఎస్ వెంకటేష్ సిపిఎం జిల్లా నాయకుడు బ్యాళ్ల అంజితో కలిసి దాడిపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

అవినీతిని ప్రశ్నిస్తే దాడులు చేస్తారా..?
ఇఎస్.వెంకటేష్

పుట్టపర్తి అర్బన్: బుక్కపట్నం డ్వాక్రా సంఘానికి సంబంధించిన డబ్బులు స్వాహా ఘటనకు సంబంధించి అధికారులు తీరుపై నిరసన తెలియజేసేందుకు వెళ్లిన ప్రజాసంఘాల నాయకులపై భౌతిక దాడులు చేయడం అత్యంత దుర్మార్గమని, దాడికి పాల్పడిన సీసీ, బుక్ కీపర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఇఎస్.వెంకటేష్ డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం పుట్టపర్తిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. డ్వాక్రా గ్రూపు సభ్యులకు సంబంధించి పెద్ద మొత్తంలో నగదు స్వాహా ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని తాము డిమాండ్ చేశామన్నారు. ఓ మహిళ ఎనిమిది లక్షల రూపాయలు స్వాహా చేసి ఇల్లు నిర్మించుకుందన్నారు. దీనిపై ఇతర గ్రూపు సభ్యులు ప్రశ్నిస్తే కుటుంబ సభ్యులతో కలిసి దాడి చేశారన్నారు. ప్రతినెలా డ్వాక్రా గ్రూపునకు సంబంధించిన నగదు జమ చేసే క్రమంలో ఎపిఎం, సిసి ఇతర అధికారులు పరిశీలించాల్సి ఉన్న పట్టించుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అధికారుల తీరుపై నిరసన తెలియజేసేందుకు వెళితే ప్రజా సంఘాల నాయకులపై భౌతిక దాడులకు దిగి బెదిరింపులకు గురి చేయడమేంటని ప్రశ్నించారు. తక్షణమే పోలీసులు వారిపై కేసు నమోదు చేయాలన్నారు.

సిసిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న సిపిఎం నాయకులు

దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోండి
సిపిఎం జిల్లా కార్యదర్శి సి.రామకృష్ణ

సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఈఎస్.వెంకటేష్‌పై దాడి చేసిన వెలుగు సిసిపై తక్షణం కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సి.రామకృష్ణ డిమాండ్ చేశారు. శ్రీ సంతోషిమాత సమైక సంఘంలో నిధులు గోల్మాల్‌పై వివరాలు తెలుసుకునేందుకు వెళ్తే ఇలా దాడి చేయడం దుర్మార్గం అన్నారు. దాడికి పాల్పడిన సిసి రవీంద్ర, నాగరాజులను అరెస్టు చేయాలని, లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిరసనలు చేపడతామని హెచ్చరించారు.

ఆసుపత్రి సూపరింటెండెంట్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న సిఐటియు నాయకులు

బకాయి వేతనాలు చెల్లించండి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్ర కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు బకాయి పడ్డ వేతనాలను తక్షణం చెల్లించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం నాడు ఆసుపత్రి సూపరింటెండెంట్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. అనంతరం సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రి, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో విధులు నిర్వహిస్తున్న శానిటేషన్ స్వీపర్స్, సెక్యూరిటీ గార్డుల వేతనాలు పెండింగ్‌లో లేకుండా పూర్తిగా ఇవ్వాలన్నారు. జీవో 138 ప్రకారం కనీసం వేతనం రూ.18,500ను ఎ1 ఏజెన్సీ ఇవ్వడం లేదన్నారు. ఈపీఎఫ్, ఈఎస్ఐ కూడా ఇవ్వకుండా కార్మికులతో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారని తెలిపారు. దీనిపై ఉన్నతాధికారులు మౌనం వీడి కార్మికులకు న్యాయం చేసే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ప్రతి సంవత్సరం రెండుసార్లు యూనిఫామ్, గ్లౌజులు, మాస్కులు ఇవ్వాలన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే నిరవధిక సమ్మెలోకి వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.నాగమణి, నగర కార్యదర్శి ముత్తుజ, నల్లమ్మ, రేఖ, ఉమామహేశ్వరి, పుష్ప, సరస్వతి పాల్గొన్నారు.

టెంపుల్ టూరిజం హబ్‌గా అభివృద్ధి చేస్తాం

ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు

ప్రజాశక్తి-రాయదుర్గం

రాయదుర్గం నియోజకవర్గం పరిధిలో పురాతన, ప్రాముఖ్యత కలిగిన ఆలయాలను కలుపుతూ "టెంపుల్ టూరిజం హబ్" పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. రాయదుర్గం పట్టణంలో మంగళవారం దశభుజ గణపతి ఆలయ కమిటీ నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రానికి పొరుగున ఉన్న రాయదుర్గం నియోజకవర్గ పరిధిలో ప్రసిద్ధి చెందిన అనేక పురాతన ఆలయాలు ఉన్నాయని గుర్తు చేశారు. నేమకల్లు, మురడి ఆంజనేయస్వామి దేవాలయాలతో పాటు సమీపంలో ఉన్న అన్ని ఆలయాలను కలిపి ఒకేసారి సందర్శించుకునే వెసులుబాటు కల్పించే ఏర్పాట్లు చేస్తామన్నారు. దశబుజ గణపతి ఆలయ అభివద్ధికి సర్కిల్ వినాయక అసోసియేషన్ రూ.3,30,000 చెక్కును ఎమ్మెల్యే ద్వారా ఆలయ కమిటీ అధ్యక్షులు బిఎన్.వెంకటేశులుకు అందజేశారు. ఆలయ యువసేవ సమితి రూ.1.10 లక్షలు అందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు వెంకటేశులు, కార్యదర్శి బండి సుధాకర్, సర్కిల్ వినాయక అసోసియేషన్ అధ్యక్షులు బీసా శ్రీనివాస్, ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు వై.వెంకటేశులు, ప్రసన్న వెంకటరమణ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు ఎన్.వెంకటేశులు, జంబుకేశ్వర స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు ఆర్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రి బాయి పూలే ఆశయ సాధనకు కృషి

జెడ్పీలో విగ్రహావిష్కరణ కార్యక్రమంలో వక్తలు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జ్యోతిబా పూలే దంపతుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాల సాధనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మినారాయణ, జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం అనంతపురం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో జెడ్పీ ఛైర్‌పర్సన్ సొంత నిధులతో ఏర్పాటు చేసిన 6 అడుగుల సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యురాలు మంగమ్మ, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల జాయింట్ కలెక్టర్లు శివ్ నారాయణన్ శర్మ, అభిషేక్ కుమార్‌తో పాటు జిల్లాలోని ఎంపీపీలు, జడ్పీటీసీలు, బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్పీ ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా పీడిత వర్గ స్త్రీల అభివృద్ధికి కృషి చేసిందన్నారు. మహిళా హక్కుల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిందని కొనియాడారు. నేటి తరం ఆమె త్యాగాలను తెలుసుకొని స్ఫూర్తి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో శివశంకర్, డిప్యూటీ సీఈవో వెంకటసుబ్బయ్యతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తీరని యూరియా కష్టాలు

అరకొర సరఫరా.. బారులుదీరిన రైతన్నలు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్

రైతన్నలకు యూరియా కష్టాలు తీరడం లేదు. ప్రయివేట్ డీలర్లు, ఎరువుల దుకాణాలల్లో యూరియా దొరకడం లేదు. కొన్నిచోట్ల ఉన్నా ఇతర కాంప్లెక్స్ ఎరువులు కొన్నవారికి మాత్రమే యూరియా విక్రయిస్తున్నట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎరువులు, పురుగుల మందుల దుకాణదారులు యూరియా కోసం రైతులు పడుతున్న అవస్తలను బలహీనత భావించి కొత్త సమస్యలు సృష్టిస్తున్నారు. ఈనేపథ్యంలో మంగళవారం కళ్యాణదుర్గం మండలం బోరంపల్లి ఆర్ఎస్‌కెలో అగ్రికల్చర్ అసిస్టెంట్ అనిత, పంచాయతీ కార్యదర్శి నవీన్, వెల్ఫర్ అసిస్టెంట్ చెన్నకేశవరెడ్డి, వెటర్నరి అసిస్టెంట్ సతీష్ పర్యవేక్షణలో యూరియా పంపిణీ చేశారు. అయితే కేవలం 140 బస్తాలు మాత్రమే ఆర్ఎస్‌కెకు రావడంతో ఒక్కో రైతుకు రెండు బస్తాలు ఇవ్వాలని నిబంధన ఉన్నా ఒక్క బస్తా మాత్రమే అందించారు. ఇదే తరహాలోనే మిగిలిన మండలాల పరిధిలో కూడా నామమాత్రంగానే యూరియా పంపిణీ చేశారు.

యూరియా కోసం బారులుదీరిన రైతులు

ప్రజాశక్తి
www.prajasakti.com

సాంకేతికతతో మరింత అభివృద్ధి

ఒటిపిఆర్ఐ డైరెక్టర్ సుబ్బారెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

ప్రస్తుతం సాంకేతికత ఎంతో ముందుకు సాగుతోందని, దీనిని ఉపయోగించుకుంటే మరింత అభివృద్ధి సాధించవచ్చని ఓటిపిఆర్ఐ డైరెక్టర్ సుబ్బారెడ్డి తెలిపారు. జెఎన్‌టియు ఓటిపిఆర్ఐలో మంగళవారం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆవిష్కార ఆంధ్ర, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా అంకుర సంస్థల ఏర్పాటుకు కావాల్సిన సాంకేతిక, నైపుణ్య అంశాలపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ జెఎన్‌టియులో ఏర్పాటు చేయడం ఎంతో ఉపయోగకరం అన్నారు. విద్యార్థులు వారి మేధస్సులో అంకురించిన ఆలోచనలను కార్య రూపంలోకి మార్చి సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలను రూపొందించ వచ్చాన్నారు. ప్రిన్సిపల్ డా॥సి.గోపీనాథ్, రీసోర్స్ పర్సన్లు ఎస్.బాలఓబులమ్మ, పి.పరమేష్ నాయక్, ఎ.సేతు మాధవ్, వి.గణేష్ మణికంఠ, ఎం సమీరాబాను, ఎం.పద్మావతి, వి.హరి చందన్, డిప్యూటీ రిజిస్ట్రార్ బి.దుర్గాప్రసాద్, రీసోర్స్ పర్సన్ పరమేష్ నాయక్ పాల్గొన్నారు.

మరమ్మతులకు గురైన బస్సుల్లో విద్యార్థులను తరలించొద్దు

సిపిఎం అనంతపురం రూరల్ ప్రాంతీయ కార్యదర్శి రామాంజనేయులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

మరమ్మతులకు గురైన స్కూల్ బస్సు

మరమ్మతులకు గురైన బస్సుల్లో విద్యార్థులను తరలించి వారి ప్రాణాలతో చెలగాటం ఆడొద్దని సిపిఎం అనంతపురం రూరల్ మండల ప్రాంతీయ కార్యదర్శి మన్నీలా రామాంజనేయులు డిమాండ్ చేశారు. మంగళవారం మన్నెల గ్రామం నుంచి ప్రయివేట్ పాఠశాలకు వెళ్తున్న బస్సుకు త్రుటిలో ప్రమాదం తప్పింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం రూరల్ మండలం మన్నీల గ్రామం నుంచి నర్సరీ నుంచి పదవ తరగతి వరకూ చదువుతున్న దాదాపుగా 50 మంది ఆకుతోటిపల్లి వద్ద ఉన్న సేతు పాఠశాలకు వెళ్తుంటారన్నారు. ఇందులో భాగంగా రోజూ మాదిరే విద్యార్థులను బస్సులో తరలిసుండగా ఊరు కూడా దాటకనే క్లచ్ ప్లేట్ విరిగిపోయి బస్సు నిలిచిపోయిందన్నారు. ఇదే స్థలానికి ఖచ్చితంగా 10 అడుగుల దూరంలో పెద్ద బావి ఉందన్నారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పినట్లయిందన్నారు. బస్సు మరమ్మతులకు గురైన వెంటనే బస్సుపై ఉన్న నెంబర్‌కు ఫోన్ చేయగా 'అవును క్లచ్ ప్లేట్ విరిగిపోయింది.. ఏం చేయాలి' అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం బాధాకరమన్నారు. బస్సు ఆగిన విషయం తల్లిదండ్రులకు కూడా తెలియకుండా గోప్యంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇలాంటి బస్సులు నడుపుతున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాప్తాడు రూరల్ ప్రాంతీయ కమిటీ కార్యదర్శి మన్నీల రామాంజనేయులు, కమిటీ సభ్యులు పోతులయ్య, పుష్పరాజు, సిద్ధయ్య, రాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

టమోటాలను పరిశీలిస్తున్న ఎపి రైతు సంఘం నాయకులు

టమోటా రైతులను ఆదుకోవాలి

ఎపి రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

కనీస మద్దతు ధర రూ.25తో మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసి టమోటా రైతులను ఆదుకోవాలని ఎపి రైతుసంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు రైతుసంఘం నాయకులు మంగళవారం అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి వద్ద ఉన్న టమోటా మండీల్లో పర్యటించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మొన్న మిర్చి, చీనీ, అరటి ,పొగాకు, మామిడి రైతులు, నిన్న బొప్పాయి, ఉల్లి రైతులు, నేడు టమోటా రైతులు గిట్టుబాటు ధరలు లభించక తీవ్రంగా నష్టపోయారన్నారు. ఒకవైపు వ్యవసాయ పెట్టుబడి, విత్తనాలు ఎరువులు క్రిమిసంహారిక మందుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. కానీ ఏ పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదన్నారు. ఉమ్మడి జిల్లాలో టమోటా సుమారు 30వేల ఎకరాలలో సాగైందన్నారు. ఎకరాకు రూ.60వేల నుంచి రూ.70వేల వరకూ రైతులు పెట్టుబడి పెట్టారన్నారు. ఈనేపథ్యంలో ధర పడిపోవడంతో దిక్కుతోచని పరిస్థితిలో ఉండిపోయారన్నారు. కనీసం టమోటా కోయడానికి కూలీలు ఖర్చులు కూడా రాకపోవడంతో పొలాల్లోనే పంటను వదిలిపెడుతున్నారు. ఈనేపథ్యంలో ప్రభుత్వం తక్షణం మార్క్‌ఫెడ్, మార్కెటింగ్ శాఖ, ఉద్యాన శాఖల ఆధ్వర్యంలో టమోటా కిలో రూ.25 కనీసం ధరతో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, పండ్లతోటల రైతుసంఘం జిల్లా కార్యదర్శి వి.శివారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి బి హెచ్ రాయుడు, రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం.పోతలయ్య, సంజీవరెడ్డి, వెంకట కొండ, తదితరులు పాల్గొన్నారు.

రైతుగుండెల్లో వైఎస్ఆర్ స్థానం పదిలం

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

రాష్ట్ర ప్రజానీకం, రైతు గుండెల్లో మాజీ ముఖ్యమంత్రి డా॥వైఎస్.రాజశేఖర్ రెడ్డి గుర్తిండిపోతారని వైసిపి మండల అధ్యక్షులు గువ్వల శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రిగా వైఎస్ఆర్ ప్రజలకు అనేక సేవలు అందించారన్నారు. వైఎస్సార్ జ్ఞాపకార్థం 2009 నవంబర్‌లో బుక్కరాయసముద్రం సహకార సంఘం సొసైటీ కార్యాలయానికి ఆయన పేరు పెట్టామన్నారు. ఆ పేరును కూటమి ప్రభుత్వం తొలగించడం సిగ్గుచేటన్నారు. వైఎస్ పేరుతను తీసివేసినంత సులువుగా ప్రజల గుండెల్లో ఆయన స్థానాన్ని చెరపలేరన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు చేసింది ఏమీ లేదన్నారు. రైతులకు కనీసం యూరియాను కూడా అందించకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి యూత్ మండల అధ్యక్షుడు పూలరంగ, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వరికూటి కాటమయ్య, చేనేత విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల భాస్కర్, మండల ప్రధాన కార్యదర్శి జగదీశ్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ నెంబర్ రఘు, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

ఆర్డీటీ కోసం న్యాయవాదుల రిలేదీక్షలు

అనంతపురం కలెక్టరేట్ : ఆర్డీటీకి ఎఫ్‌సిఆర్‌ఎను పునరుద్ధరించాలని కోరుతూ అనంతపురం కోర్టు వద్ద న్యాయవాదుల ఆధ్వర్యంలో రిలే దీక్షలను మంగళవారం ప్రారంభించారు. ఈ దీక్షల్లో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్(ఐలు) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వీరమాసప్ప, సతీష్, నరసింహులు, సీనియర్ న్యాయవాది బడా నారాయణరెడ్డి, బహుజన లాయర్స్ ఫోరమ్ నారాయణప్ప, జూనియర్ న్యాయవాది శివ, మహిళా న్యాయవాది మహేశ్వరి పాల్గొన్నారు. బార్ అసోషియేషన్ అధ్యక్షులు పి.గురుప్రసాద్, ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ మెంబర్ రామరెడ్డి, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ వెంకటరాముడు మద్దతు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో పేదలకు అనేక విధాలుగా సేవలు అందిస్తున్న ఆర్డీటీకి వెంటనే ఎఫ్‌సిఆర్‌ను పునరుద్ధరించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీ

ప్రజాశక్తి-నార్పల

మండల కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాలను వ్యవసాయ శాఖ, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు సంయుక్తంగా మంగళవారం తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పుడమి అగ్రిమార్ట్, మన గ్రోమోర్ కేంద్ర, సంకల్ప కేంద్రం, నార్పల రైతు సేవా సహకార సంఘంలోని ఎరువుల దుకాణాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతు సేవా సహకార సంఘంలో యూరియా సరఫరాను పరిశీలించారు. అదేవిధంగా పుడమి అగ్రిమార్ట్, సంకల్పం ఎరువుల దుకాణాల్లో భౌతిక నిల్వలు, స్టాక్ రిజిస్ట్రర్లలో తేడాలు ఉండటంతో రూ.1.43లక్షల విలువజేసే 5.30 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువుల అమకాలను నిలుపుదల చేశారు. అదేవిధంగా ఎరువులను రైతులకు ఎంఆర్‌పి ధరకే విక్రయించాలని సూచించారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం డీఎస్పీ నాగభూషణం, ఎస్ఐ నరేంద్రభూపతి, ఏవో వాసుప్రకాష్, మండల వ్యవసాయ అధికారి సి.చన్నవీరస్వామి, ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో ఓజోన్ పొర సంరక్షణ దినోత్సవం

ప్రజాశక్తి-రాయదుర్గం

కెటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వృక్ష, రసాయన శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఓజోన్ పొర సంరక్షణ దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఓజోన్ పొరను సంరక్షించే బాధ్యత ప్రతి మానవుడు స్వీకరించాలన్నారు. సౌకర్యాల మాటున ప్రకతికి అసౌకర్యం కలిగించే పనులను మానుకోవాలన్నారు. అనంతరం సైన్స్ విద్యార్థులు ఓజోన్ పొరపై అవగాహన కలిగించే పోస్టర్ ప్రదర్శన ఏర్పాటు చేశారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, అధ్యాపకులు సునీల్ కన్నా, ఫరీసా పిర్దోస్, బాబు, ప్రసాద్, విజయ్ కుమార్, నాగరాజా రెడ్డి, శ్రీరామరెడ్డి, నాగప్ప, పాలరాజ్, చంద్రశేఖర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు నారాయణ, కోదండరాములు పాల్గొన్నారు.

స్కూల్ ఫెడరేషన్ గేమ్స్‌లో విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

ప్రతిభ కనబరిచిన క్రీడాకారులతో అతిథులు

69వ ఆంధ్రప్రదేశ్ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఆర్చరీ, కరాటే, రగ్బీ, అండర్-14, అండర్-17, అండర్-19 బాలురు, బాలికలకు పోటీల్లో విద్యార్థులు సత్తాచాటారు. ఈ పోటీలను ఫెన్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మురళీకృష్ణ ప్రారంభించారు. అనంతరం మంచి ప్రతిభ ప్రదర్శించిన బాల, బాలికలను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. కాగా డీఇఒ ఆదేశాల మేరకు ఈనెల 17, 18, 19వతేదీల్లో నిర్వహించనున్న ఎస్‌జిఎఫ్ జిల్లా సెలెక్షన్స్‌ను వాయిదా వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం, సత్యసాయి జిల్లాల పాఠశాల క్రీడా కార్యదర్శులు శ్రీనివాసులు, శకుంతల, లక్ష్మీనారాయణ, సుహాసిని, నరసింహారెడ్డి, ఎపి శాప్ వ్యాయామ ఉపాధ్యాయులు నిరంజన్‌రెడ్డి, ఓబులేసు, సమీర, రేఖ, లీలారాణి, ప్రత్యూష, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల స్థాయి పెంపుపై హర్షం

రాయదుర్గం : మినీ అంగన్వాడీ కేంద్రాల స్థాయిని పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై అంగన్వాడీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు నివాసం వద్ద ఐసిడిఎస్ సిడిపిఒ ఎఎల్ పద్మావతి, అంగన్వాడీ కార్యకర్తలు ఆనందం పంచుకున్నారు. విప్‌కు శాలువా కప్పి సత్కరించారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రాధా, మేరీ మాట్లాడుతూ సిఐటియు అనుబంధంగా ఉన్న తమ యూనియన్ దీర్ఘకాలంగా చేసిన పోరాట ఫలితమే మినీ అంగన్వాడీ కేంద్రాలు స్థాయి పెంచడం అన్నారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు, టిడిపి పట్టణ అధ్యక్షుడు నాగరాజు, మండల కన్వీనర్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

డప్పు కళాకారులకు రూ.7వేల పింఛన్ ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

వినతిపత్రం అందజేస్తున్న డప్పు కళాకారులు

అర్హులైన డప్పు కళాకారులకు రూ.7వేల పింఛన్ ఇవ్వాలని పలువురు డప్పు కళాకారులు కోరారు. ఈమేరకు మంగళవారం మండల పరిధిలోని పెద్దపొలమడ, చిన్న పొలమడ, నందలపాడు, గంగాదేవిపల్లి, ఊరుచింతల, సజ్జలదిన్నె, వెంకటరెడ్డిపల్లి, ఆలూరు గ్రామ సచివాలయాల్లో అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఏళ్ల తరబడి చేసిన ఆందోళనల కారణంగా డబ్బు కళాకారులకు పింఛన్ సౌకర్యం కల్పించిందన్నారు. అయితే ప్రస్తుతం పెరిగిన నిత్యావసర వస్తువుల ధరల కారణంగా డబ్బు కళాకారులకు ఇస్తున్న పింఛన్ ఏ మాత్రం సరిపోడం లేదన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం డప్పు కళాకారులపై దృష్టి పెట్టి రూ.7వేలు పింఛన్ అందించి ఆదుకోవాలని కోరారు. అలాగే ఆగిన డప్పు, దుస్తులు, గజ్జలు మంజూరు చేయాలని, ఏ సమస్య లేకుండా గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఇంటి స్థలం మంజూరు చేయాలని కోరారు. ఆయా సమస్యలపై ఈనెల 18న స్థానిక ఎంపిడిఒ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డప్పు కళాకారుల జిల్లా అధ్యక్షులు నాగరాజు, కళాకారులు పెద్దన్న, గోవిందప్ప, శ్రీరాములు, ఓబులేసు, రంగప్ప, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత : విప్ కాలవ

ప్రజాశక్తి-రాయదుర్గం

మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు

రాష్ట్రంలో ప్రజలు అందులోనూ మహిళల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోందని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. పట్టణంలోని తొమ్మిదవ ఎన్నికల వార్డు నేతాజీ రోడ్డు వద్ద మంగళవారం నాడు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. స్వార్థపూరిత నేతల చేతుల్లో పాలన ఎలా ఉండేదో గత వైసిపి పాలకులు గుర్తు చేశారన్నారు. ఐదేళ్లలో రాయదుర్గాన్ని అన్ని విధాలా నాశనం చేశారన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన కొత్త స్మార్ట్ రేషన్ కార్డులలో కుటుంబ యజమానిగా తల్లి ఉంటుందన్నారు. ఈ కార్డు క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే పూర్తి వివరాలు తెలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు, తహశీల్దార్ నాగరాజు, మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి, మున్సిపల్ వార్డు సభ్యులు ప్రశాంతి, జ్యోతి, పద్మజ, టిడిపి నాయకులు పురుషోత్తం, నాగరాజు, భారతి, సంపత్ కుమారి, గౌరీ, లోకేష్ పాల్గొన్నారు.

పట్టణంలోని 28వ వార్డులో స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు. మాజీ మున్సిపల్ వార్డ్ సభ్యులు ఇన్‌ఛార్జి ధనార్జున ఆధ్వర్యంలో వీటిని అందించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ బాలరాజు, స్టోర్ డీలర్ సత్యనారాయణ, వార్డ్ అధ్యక్షులు కాంబ్లె రాజశేఖర్, ఎర్రిస్వామి, గోవర్ధన్, మైనారిటీ అధ్యక్షులు జావీద్, శివప్ప పాల్గొన్నారు.

నేటి నుంచి ప్రత్యేక వైద్యశిబిరాలు

ప్రజాశక్తి-అనంతపురం

'ఆరోగ్యవంతమైన మహిళ-శక్తివంతమైన కుటుంబం' కార్యక్రమంలో భాగంగా జిల్లాలో బుధవారం నుంచి వచ్చేనెల 2వతేదీ వరకూ ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి ఇబి దేవి తెలిపారు. ఈమేరకు మంగళవారం స్థానిక కార్యాలయంలో ఇందుకు సంబంధించిన గోడ పత్రికలను డిఎంహెచ్ఒ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన 'స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్'లో భాగంగా సమగ్ర ఆరోగ్య ప్రచార, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మహిళల ఆరోగ్యాన్ని కాపాడి కుటుంబం బలపరిచే లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. జిల్లాలోని 45 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 25 పట్టణ ఆరోగ్య కేంద్రాలు, 433, ఆరోగ్య ఉపకేంద్రాలు, 3 ఏరియా ఆసుపత్రులు, 7, సామాజిక ఆరోగ్య కేంద్రాలు మరియు అనంతపురం సర్వజన వైద్యశాలతో కలిపి 514 ప్రదేశాలో రోజూ ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళ ఆరోగ్యంపై అవగాహన పెంచడం, మహిళలకు సమయానుకూల వైద్య సేవలు అందించడం, పోషక ఆహారాన్ని ప్రోత్సహించడం, కుటుంబాలను స్వశక్తి, చేయడం అనగా తమ జీవనోపాధికి శక్తివంతంగా, పని చేసి వారి జీవన ప్రమాణాలను మెరుగు పర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. కావున జిల్లాలోని మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మహిళలు, బాలికలకు వైద్య పరీక్షలు తప్పనిసరి

బుక్కరాయసముద్రం : మహిళలు, బాలికలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని వైద్యాధికారి స్వాతి లక్ష్మి తెలిపారు. మంగళవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో రెవెన్యూ అధికారి శ్రీధర్ మూర్తి అధ్యక్షతన స్వస్థనారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి స్వాతి లక్ష్మి మాట్లాడుతూ ఈనెల 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు సచివాలయం వారీగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో బాలికలు, మహిళలు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో. మండల పరిషత్ అభివృద్ధి అధికారి సదాశివ, కొర్రపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఇందిరా ప్రియదర్శిని, మండల విద్యాధికారి లింగానాయక్, మండల ఐకెపి ఎపిఎం అనిత, సిహెచ్ఒ మోహన్ రావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కౌసల్య, హెల్త్ అసిస్టెంట్ ధనుంజయ పాల్గొన్నారు.

అన్నదమ్ముల భూ సమస్యను రాజకీయం చేయొద్దు

టిడిపి కన్వీనర్ శ్రీనివాసులు

ఆత్మకూరు : మండల పరిధిలోని తలుపూరు గ్రామంలో నెలకొన్న అన్నదమ్ముల భూ సమస్యలను వైసిపి నాయకులు రాజకీయం చేయడం తగదని టిడిపి మండల కన్వీనర్ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో ఎన్ని దాడులు జరిగాయో.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్ని దాడులు జరిగాయో.. చర్చించేందుకు వైసిపి నాయకులు సిద్ధంగా ఉన్నారా.. అని సవాల్ విసిరారు. ముఖ్యంగా మండలంలోని తలుపూరులో జరిగిన అన్నదమ్ముల భూ సమస్యకు రాజకీయ రంగు పులిమి ప్రభుత్వంపై నిందలు మోపి వారి పత్రికలో వార్తలు రాయించడం సమంజసం కాదన్నారు. గత వైసిపి ఐదేళ్ల పాలనలో ఇదే ఆత్మకూరు మండలంలో బ్రాహ్మణ యాలేరు గ్రామంలో కురుబ కులస్తులపై వైసిపి నాయకులు దాడి చేసి మహిళలని కూడా చూడకుండా జుట్టు కత్తిరించలేదా.. అని నిలదీశారు. ఇప్పటికైనా వైసిపి నాయకులు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. ఈ సమావేశంలో టిడిపి హిందూపురం అధికార ప్రతినిధి శశాంక్‌బాబు, ప్రధాన కార్యదర్శి నరసింహచౌదరి, కురుబ తిప్పేస్వామి, కురుబ ఆది, మంగళ ఆనంద్, కురుబ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల విరాళం

యాడికి : మండలంలోని నగరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులు మంగళవారం విరాళం అందించారు. పాఠశాలలో 1987 - 1992 బ్యాచ్‌కు చెందిన ఆరు నుంచి 10వ తరగతికి చెందిన పూర్వ విద్యార్థులు రూ.8వేల విలువజేసే హావెల్స్ సీలింగ్ ఫ్యాన్లను పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్, రామ్‌భూపాల్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

జెవివి రాష్ట్ర కమిటీలో జిల్లా వాసులకు చోటు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

డాక్టర్ ప్రసూన

వీరరాజు

ఈనెల 13,14న విజయనగరంలో జరిగిన జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర మహాసభల్లో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో అనంతపురం జిల్లా నుంచి రాష్ట్ర కమిటీ సభ్యులుగా జెవివి జిల్లా గౌరవ అధ్యక్షురాలు డా॥ పి.ప్రసూన, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరరాజు ఎంపికైనట్లు రాష్ట్ర గౌరవ సలహాదారు డా॥ ఎం.గేయానంద్ తెలియజేశారు. వీరితో పాటు రాష్ట్ర అడిట్ కమిటీ కన్వీనర్‌గా సాకే భాస్కర్, విద్యాసబ్ కమిటీ సభ్యులుగా ఎస్.మహమ్మద్ జిలాన్, వైద్య విభాగం సబ్ కమిటీ కో-కన్వీనర్‌గా కె.లక్ష్మీనారాయణ, మ్యాజిక్ సబ్ కమిటీ సభ్యులుగా ఎం.ప్రసాద్, సమతా సబ్ కమిటీ సభ్యులుగా కె.నాగరత్న ఎన్నియ్యారని తెలిపారు. మహాసభలో రాబోవు రెండు సంవత్సరాల కాలంలో జెవివి చేపట్టబోయే భవిష్యత్ కర్తవ్యాలను నిర్ణయించుకోవడం జరిగిందని, వాటిని నూతన నాయకత్వం అమలు పరుస్తుందని గేయానంద్ తెలియజేశారు.

22న చలో విజయవాడ

ప్రజాశక్తి-అనంతపురం



పోస్టర్లను విడుదల చేస్తున్న కౌలురైతు సంఘం నాయకులు

నూతన కౌలు చట్టం తీసుకురావాలని, అన్నదాత సుఖీభవ పథకాన్ని కౌలు రైతులకు వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22వతేదీ చేపట్టనున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కౌలు రైతుసంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈమేరకు మంగళవారం ఉరవకొండలోని సిపిఎం కార్యాలయంలో చలో విజయవాడకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి నాయకులు ఎన్నికల ముందు నూతన కౌలు చట్టం తెస్తామని హామీ ఇచ్చారన్నారు. అలాగే భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా గ్రామసభల ద్వారా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే అధికారంలోకి వచ్చాక ఆయా హామీలపై చర్చ లేకపోవడం బాధాకరమన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఆయా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి కౌలు రైతులు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుసంఘం జిల్లా అధ్యక్షులు ఎ.రంగారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, కౌలు రైతుల నియోజవర్గ అధ్యక్ష, కార్యదర్శులు సురేష్, వెంకటేష్, మండల నాయకులు సుంకన్న, వన్నూరుస్వామి, నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులను ఆదుకోవాలి

గుత్తి : గుత్తి చెరువులో చేపలు పట్టుకుని జీవనం సాగించే మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు మత్స్యకారులు కోరుతున్నారు. మంగళవారం స్థానిక చెరువు వద్ద మండల బెస్త కుల సంఘం నాయకులు మాట్లాడుతూ గుత్తి చెరువు మరువ పారడంతో నీటి ప్రవాహానికి చెరువులోని చేపలన్నీ దిగువకు వెళ్లిపోతున్నాయన్నారు. తద్వారా గంగపుత్రులకు భారీ నష్టం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి గుత్తి చెరువులో చేప పిల్లలను కొనుగోలు చేసి చెరువులో వదిలామని, ఈనేపథ్యంలో మరువ పారడంతో నీటి ప్రవాహానికి సుమారు ఐదు టన్నులకు పైగా చేపలు దిగువకు వెళ్లాయన్నారు. ఫలితంగా రూ.5లక్షల వరకు నష్టం వాటిలినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. దీనికితోడు పట్టుకోవడానికి వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్దఎత్తున వలలు వేసి చేపలను పట్టుకుంటున్నారన్నారు. కావున ప్రభుత్వం ఆదుకోవాలని మత్స్యకారులు కోరారు.

జిల్లాకు 1482.30 మెట్రిక్ టన్నుల యూరియా రాక

అనంతపురం : అనంతపురం జిల్లాకు ఆర్‌సిఎఫ్ కంపెనీకి చెందిన యూరియా 1482.30 మెట్రిక్ టన్నులు మంగళవారం వచ్చినట్లు ఎడిఎ అల్తాఫ్ అలీ ఖాన్ తెలిపారు. ఇందులో మార్క్‌ఫెడ్‌కు 899.01 మెట్రిక్ టన్నులు, ప్రయివేటు డీలర్లకు 583.29 మెట్రిక్ టన్నులను జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

వాహన మిత్రపై హర్షం

రాయదుర్గం : వాహన మిత్ర ద్వారా ఆటో యజమానులకు ఏడాదికి రూ.15 వేల ఆర్థిక సాయం ప్రకటించడంపై టిఎన్‌టియుసి హర్షం వ్యక్తం చేసింది. రాయదుర్గం పట్టణంలోని వినాయక కూడలిలో మంగళవారం నాడు ముఖ్యమంత్రితో పాటు ఇతర మంత్రుల ఫొటోలకు ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు నాగరాజు, మండల పార్టీ అధ్యక్షుడు హనుమంతు, మహబూబ్ బాషా, ఆటో వెంకటేశులు, మల్లేష్, ధనార్జున, వేణు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

చేపల పెంపకానికి వేలం

రాయదుర్గం రూరల్ : మండల పరిధిలోని 74 ఉడేగోళం గ్రామంలో ఉన్న చెరువులో చేప పిల్లలు వదిలి విక్రయించుకునేందుకు మంగళవారం నాడు ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద వేలంపాట నిర్వహించారు. సర్పంచి దుర్గమ్మ అధ్యక్షతన జరిగిన వేలం పాటలో 12 మంది పాల్గొన్నట్లు పంచాయతీ కార్యదర్శి వెంకట రాముడు తెలిపారు. సురేష్ బాబు అత్యధికంగా రూ.4,42,500కు వేలం దక్కించుకున్నారు.

గుండెపోటుతోనే రామకృష్ణనాయక్ మృతి : డీఎస్పీ

శింగనమల : మండల పరిధిలోని నాగులగుడ్డం తండాకు చెందిన రామకృష్ణ నాయక్ గుండెపోటుతోనే మరణిం చాడని డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. పోలీసులు కొట్టడంతోనే రామకృష్ణనాయక్ మృతిచెందాడని ఆరోపిస్తూ సోమవారం కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్ ముందు ఆందోళన చేసిన విషయం తెలిసిందే. ఇందుకు స్పందించిన ఎస్పీ విచారణకు ఆదేశించడంతో డీఎస్పీ వెంకటేశ్వర్లు స్థానిక పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని విచారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగులగుడ్డం తండాకు చెందిన రామకృష్ణనాయక్ పోలీసులు కొట్టడంతోనే చనిపోయాడన్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. గుండెపోటుతోనే మృతిచెందినట్లు విచారణలో తేలిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ కౌలుట్లయ్య, శింగనమల, నార్పల ఎస్ఐలు విజయ్‌కుమార్, సాగర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

138.6 టన్నుల యూరియా పంపిణీ : ఎఒ

శింగనమల : మండల వ్యాప్తంగా 138.6 టన్నుల యూరియాను పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి అన్వేష్‌కుమార్ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంతోపాటు తరిమెల, కల్లుమడి, రాచేపల్లి, కొరివిపల్లి, ఉల్లికల్లు రైతు సేవా కేంద్రాల ద్వారా యూరియాను పంపిణీ చేశామన్నారు. మరో 126 టన్నుల యూరియాకు ఇండెంట్ పెట్టామని, మూడు రోజుల్లో మిగిలిన కేంద్రాలకు కూడా సరఫరా చేస్తామన్నారు.

శైలజానాథ్‌కు పరామర్శ

పుట్లూరు : వైరల్ ఫీవర్‌తో హైదరాబాదులో చికిత్స పొందుతున్న వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త శైలజానాథ్‌ను మండల వైసిపి కన్వీనర్ మహేశ్వర్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా శైలజనాథ్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే కొలుకుని నియోజకవర్గానికి వస్తారని తెలిపారు.

సర్వసభ్య సమావేశం

పుట్లూరు : మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి రాఘవరెడ్డి అధ్యక్షతన మంగళవారం సర్వసభ సమావేశం నిర్వహించారు. మండలంలో 11 మంది ఎంపిటిసిలు, 23 మంది సర్పంచులు ఉండగా కేవలం నలుగురు ఎంపిటిసిలు, ఆరుగురు సర్పంచులు మాత్రమే హాజరయ్యారు. అధికారులు కూడా కొంతమందే హాజరయ్యారు. దీంతో వచ్చిన అధికారులు వారి పరిధిలో నిర్వహిస్తున్న పనుల గురించి ప్రజాప్రతినిధులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఎంపిడిఒ శివప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ మహబూబ్‌బాషా, వైద్యాధికారి శ్రీవాణి, ఎంఇఒలు శ్రీదేవి, ప్రేమ్‌కుమార్, ఏవో కాత్యాయని, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

గుత్తి : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ డి.ప్రభాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో మండల ప్రగతితో పాటు పలు అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. కావున సమావేశానికి సర్పంచులు, ఎంపిటిసిలు, మండల స్థాయి అధికారులు హాజరుకావాలని కోరారు.

టెండరు ప్రకటన

RC.No:0904/95/2025 తేది: 16.09.2025

జిల్లా పరిషత్ కార్యాలయము నందు నిర్మించిన 12 షాపులలో అద్దె కొరకు ఆసక్తి గల అభ్యర్థుల నుండి టెండరు కోరబడుచున్నది. టెండరు ఫారములు కార్యాలయ పనివేళ్లలో17.9.2025 తేది నుండి రూ.2000 చెల్లించి పొందగలరు. ఇతర వివరాలకు కార్యాలయము నందు సంప్రదించగలరు.

ఇట్లు
CEO/ZPP/Ananthapur

BEFORE THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL AT PONNERI
(IN THE COURT OF IVth ADDITIONAL DISTRICT and SESSIONS JUDGE, PONNERI)
M.C.O.P.No.304 of 2022
M.Padmavathi and others ...Petitioners
-Vs-
Miduthuru Alli Peera and another
.......Respondents
NOTICE
R-1, MIDUTHURU ALLI PEERA, S/o.M.Nasiruddin, No.1-162-A, Medukurthy Village, Yellanur Mandal, Anantapuramu District, A.P – 515 411 **....1st Respondent**

Take notice that the above said MCOP No.304 of 2022 have filed by the petitioners for the compensation of the 1st petitioner's husband and 2nd to 6th petitioner's father namely Marimuthu was died a fatal accident on 02.04.2016. That the above MCOP is posted for 1st respondent's appearance on 24.10.2025 at 10.15.A.M, on that day the 1st respondent is appear in person or his counsel must be present before the Hon'ble Motor Accidents Claims Tribunal Ponneri at IVth ADDITIONAL DISTRICT and SESSIONS JUDGE, PONNERI, or otherwise the above MCOP is decided as against you.

V.AMMARATH GANDHI
V.THIRUPATHI
Counsels for petitioners

సాంకేతిక విద్యలో

కలికితురాయి ఎస్‌విఐటి

కరస్పాండెంట్ విబిఆర్.శర్మ

వార్త 4లో

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
45
45వ వార్షికోత్సవ ప్రత్యేక అనుబంధం
అనంతపురం జిల్లా బుధవారం 17-09-2025 8 పేజీలు

ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..

శ్రీ సత్యసాయి మరియు S.L.N విద్యాసంస్థలు, అనంతపురము వారి ఆధ్వర్యంలో

SRI VENKATESWARA INSTITUTE OF TECHNOLOGY

Web Code
SVIT
AUTONOMOUS

"క్రమశిక్షణతో కూడిన ప్రామాణిక విద్య ఉంటే భవిష్యత్తులో ఎక్కడైనా రాణిస్తారు" ప్రతి సం॥ JNTU పరిధిలో జిల్లాలో అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధిస్తున్న ఏకైక సంస్థ

బాల బాలికలకు హాస్టల్ వసతి కలదు

అనంతపురం, ధర్మవరం, బత్తలపల్లి నుండి బస్సు సౌకర్యం కలదు

Highlights

- Quality & Disciplined Education
- Efficient & Experienced Faculties
- Guest Lectures by Experts
- Rich Infrastructure
- Corporate Recruitment Training
- Technical Symposiums & Workshops
- Students Counselling Cell
- Placement Activities
- Internships

Courses Offered

B.Tech : CSE, CSM (AI & ML), ECE, EEE, MECH, CIVIL
M.Tech : VLSI & EMBEDDED SYSTEMS, PRODUCTION ENGINEERING, CSE, CSE (AI & ML), EEE - ELECTRICAL POWER SYSTEMS

ADMISSION OPEN

300+ PLACEMENTS

TOTAL PLACEMENTS 2024-25

NAME OF THE COMPANY	NUMBER OF STUDENTS SELECTED	PACKAGE (LPA)
accenture	12	7
Ninestars	21	6
wipro	33	3.6
genpact	29	3.4
WISSEN INFOTECH	42	3.2
MOURITECH	45	2.9
Tech Mahindra	55	2.8
MDotByte	12	2.5
HCL	51	2.4

NAAC ACCREDITED

ISO 9001:2015 ISO CERTIFIED ENGINEERING COLLEGE & RECOGNISED BY UGC WITH SECTION 2(f)

100% GENUINE PLACEMENTS

MANAGEMENT TEAM

V.B.R.Sharma
Correspondent/ Secretary-SVIT Sri Satyasai Junior College & SLN Jr & Degree College, Alamuru Road, Ananthapuramu

B.V.Krishna Reddy
President-SVIT
SVRS Infra Projects
Ram Nagar, Ananthapuramu

Vennapusa Ravindra Reddy
Vice President-SVIT
Ananthapuramu

ADMINISTRATION

Vennapusa Ramakanth Reddy
M.Tech, P.hD
Managing Director

Dr.T.Vishnu Vardhan
M.E., P.hD,
Principal

N.H. 44, Hampapuram (V), Rapthadu (M), Anantapuramu.
Ph : 7093227022,7093237022,7995187022

ప్రజాశక్తి అప్రతిహత ప్రస్థానం

తెలుగు నేలపై ప్రారంభమైన మొట్టమొదటి దినపత్రిక ప్రజాశక్తి. 1942లో వారపత్రికగా ప్రారంభమై 45లో దినపత్రికగా ఎదిగింది. ఇప్పటికీ ప్రజాశక్తి స్వర్ణోత్సవాన్ని కూడా పూర్తి చేసుకుని 79 ఏళ్లుగా పురోగమిస్తోంది. ఈ 80 ఏళ్ల గమనంలో అనేక ఆటుపోట్లను, ఎత్తుపల్లాలనూ అధిగమించింది. 45 ఏళ్ల క్రితం ప్రజాశక్తి దినపత్రికగా పున:ప్రారంభమై నాలుగు దశాబ్దాలు పూర్తి చేసుకుని 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సమయం ఇది. ప్రారంభమైంది మొదలు పాఠకుల ఆదరణ, శ్రేయోభిలాషుల సహకారంతో అప్రతిహతంగా పురోగమిస్తోంది. ప్రజా ఉద్యమంలోనూ, పత్రికా రచనల్లోనూ సవ్యసాచిలా రాణించిన మోటూరు హనుమంతరావు సంపాదకత్వంలో, మహానేత పుచ్చలపల్లి సుందరయ్య దార్శనికతలో 1981 ఆగస్టు 1న విజయవాడ కేంద్రంగా ప్రారంభమైన ప్రజాశక్తి అనతి కాలంలోనే ఉమ్మడి రాష్ట్రంలో 10 కేంద్రాలకు విస్తరించింది. నవ్యాంధ్రప్రదేశ్‌లో నేడు 8 కేంద్రాల నుంచి ప్రచురితమవుతోంది. పత్రికా రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికను అందుకోవడానికి ప్రయత్నిస్తోంది. రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా పోరాటాలకు అక్షరసాయాన్ని అందిస్తూ ప్రత్యామ్నాయ జర్నలిజాన్ని ప్రోత్సహిస్తోంది. ప్రజల సహకారం, సిబ్బంది నిబద్ధత ఆధారంగా ప్రజాశక్తి పయనం ముమ్ముందుకు సాగుతోంది. రాష్ట్ర విభజన అనంతరం హైదరాబాద్ నుండి విజయవాడకు తరలి వచ్చిన ప్రజాశక్తి ప్రధాన కార్యాలయం కొన్నాళ్లు అద్దెభవనంలో సాగింది. 2020 నవంబరు 6వ తేదీన రాష్ట్ర రాజధాని కేంద్రం తాడేపల్లిలో నిర్మాణం పూర్తి చేసుకున్న సొంత భవనం నుండి కార్యకలాపాలను సాగిస్తూ అప్రతిహతంగా పురోగమిస్తోంది.

తాడేపల్లిలోని ప్రజాశక్తి ప్రధాన కార్యాలయం

ప్రజాశక్తి వారపత్రికగా నడిచింది. వారపత్రిక తేవడానికి అవసరమైనంత మేరకు కంపోజింగ్, ప్రెస్ ఉన్నాయి. దినపత్రికగా తీసుకురావడానికి చాలా సిబ్బంది కావాలి. యంత్రాంగమూ పెరగాలి. మూడు నెలల ముందు సన్నాహాలు మొదలయ్యాయి. సుందరయ్య ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. మోటూరు హనుమంతరావు పత్రికా నిర్వహణ సంబంధమైన ఏర్పాట్లు చూశారు.

ప్రజాశక్తి దినపత్రికగా రాబోతుందన్న వార్త వామపక్ష ప్రగతిశీల వాదులకు ఎంతో ఉత్సాహాన్నిచ్చింది. నాయకుల ద్వారా దాతలు సహాయ సహకారాలు అందజేశారు. పుచ్చలపల్లి సుందరయ్య అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎ.ఎం.ఎస్ నంబూద్రిపాద్ పత్రిక తొలి ప్రతిని ఆవిష్కరించారు. ఆ సందర్భంగానే సుందరయ్య... కమ్యూనిస్టులు పత్రికను ఎంత విలువైనవిగా పరిగణిస్తారో వివరించారు. అప్పటివరకూ విశాలాంధ్ర మాత్రమే వామపక్ష దినపత్రికగా వెలువడుతుండేది. కమ్యూనిస్టు పత్రికలంటే అదే నమూనాలో ఊహించేవారు. సాధారణ వార్త ఎంత ముఖ్యమైనదైనా, అంతకంటే పార్టీ సంబంధమైన వార్తకే ప్రథమ ప్రాధాన్యతనివ్వడం, ఉద్యమ సంబంధమైన నాయకుల ప్రకటనలు మొదటిపేజీలో ఇవ్వడం ఇందులో ప్రధానాంశం. అయితే ప్రజాశక్తిని కేవలం వ్యూస్ పేపరుగా కాక న్యూస్ పేపర్‌గా తీసుకురావాలని నాయకత్వం భావించింది. అంటే కేవలం పార్టీ సంబంధిత వార్తలు మాత్రమే కాకుండా, అన్ని రకాలైనవి ఇవ్వాలని నిర్ణయమైంది. ఇదో కొత్త ఒరవడి. అయితే దాన్ని సంపూర్ణం గావించడానికి చాలా కాలం పట్టింది. ప్రజాశక్తి దినపత్రిక పున్నప్రారంభమైన కొద్ది రోజుల్లోనే కారల్ మార్క్స్ శతజయంతి ఉత్సవాలు వచ్చాయి. అ పైన సిపిఎం జాతీయ మహాసభలు విజయవాడలో అపూర్వంగా జరిగాయి. ఇవన్నీ కూడా పాఠకులకు ఆసక్తికరమైన సందర్భాలు కావడంతో పత్రిక చురుగ్గా నడిచింది. ఆదివారం అనుబంధం విభిన్నంగా ఉందని అభినందనలు వచ్చాయి. పెద్ద యంత్రాంగం లేకున్నా ఉత్సాహవంతులైన యువ పాత్రికేయులే శ్రమపడి రాస్తుండేవారు.

ప్రత్యేకతలు... ప్రతిబంధకాలు

1984లోనే తొలిసారిగా పరిశ్రమల సంచిక, స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక సంచికలు విడుదలయ్యాయి. ఇవన్నీ పత్రిక స్థాయి పెరిగేందుకు దోహదపడ్డాయి. 1984లో ఇందిరాగాంధీ హత్య జరిగినప్పుడు ప్రజాశక్తి ప్రచురించిన పెద్ద ఫొటో హిందూ దినపత్రిక తర్వాత అత్యుత్తమంగా ఉన్నట్లు ప్రశంసించారు. ఇవన్నీ ఉన్నా న్యూస్ ప్రింట్ వ్యయం, జీతభత్యాలు వగైరాలు పెరగడంతో, పత్రిక నిర్వహణ కష్టంగా మారింది. అడ్వర్‌టైజ్‌మెంట్లు చాలని స్థితి. ఆ దశలో యాజమాన్యం ఆరు పేజీల పత్రికను నాలుగు పేజీలకు తగ్గించాలని నిర్ణయించింది. ఇతర పత్రికల పోటీని తట్టుకోవడమే కష్టంగా ఉన్న తరుణంలో ఉన్న పేజీలను తగ్గించడం, పత్రికల్లో వచ్చే ప్రధాన విషయాలేవీ దెబ్బతినకుండా ముందే తగు ప్రణాళిక తయారైంది. ఏమైనా ప్రజాశక్తి రాజకీయ నిబద్ధత, పాఠకాభిమానం దాన్ని నిలబెట్టాయి.

ఈ కాలమంతటా సాంకేతికంగానూ, సిబ్బంది దృష్ట్యాను ప్రజాశక్తి హంగులు సమకూర్చుకుంటూనే వచ్చింది. ఉన్నంతలో అదనపు ఆకర్షణలు, శీర్షికలను జత చేసింది. అన్నిటికన్నా ముఖ్యంగా రాజకీయ నైశిత్యాన్ని నిలబెట్టడంలో విశేష కృషి చేసింది. రాష్ట్రంలోని రాజకీయ సీనియర్ నాయకుల్లో ఒకరుగా, కమ్యూనిస్టు వ్యాఖ్యాతల్లో అగ్రగణ్యుడుగా పేరెన్నికగన్న మోటూరు సంపాదకీయం దానికి పెద్ద పెట్టుబడి కాగా, ఉత్సాహం, అంకితభావం గల సంపాదకవర్గం, యాజమాన్యం, సిబ్బంది దాన్ని ముందుకు నడిపే సైన్యంగా పనిచేశారు. అప్పటికే రంగంలో ఉన్న పత్రికలకు ధీటుగా అది ముందుకు సాగింది.

1984 ఎన్నికల పోరాటంలో ప్రజాశక్తి ఇచ్చిన సమాచారం, ప్రత్యేక ఫీచరింగ్ నినాదాలు వంటివి అందరినీ ఆకర్షించాయి. 1985లో కారంచేడులో దళితులపై హత్యాకాండ జరిగింది. ఆ వార్తను ముందుగా ఇచ్చిన వాటిలో ప్రజాశక్తి ఒకటి. తర్వాత కూడా ఆ వివరాలను ప్రత్యేక ప్రాధాన్యతతో ఇస్తూ వచ్చింది. 1985 మే 25న సుందరయ్య కన్నుమూశారు. పత్రిక మొదటి పేజీలో ఆయన పెద్ద ఫోటోతో రాసిన లీడ్ పాఠకులను కదిలించింది. లౌకిక పార్టీల ఆధ్వర్యంలో సాగిన ఉద్యమాలకు ఎప్పుడూ ప్రజాశక్తి వాణిలా పని చేస్తూ వచ్చింది. దానితో పాటు పలు శీర్షికల ద్వారా రాజకీయ, సైద్ధాంతిక చైతన్యం పంచిపెట్టింది.

1988 డిసెంబర్‌లో వంగవీటి మోహనరంగా హత్యానంతరం అల్లర్లు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీశాయి. సంయమనంతో, సమతుల్యతతో వ్యవహరించి వాస్తవాలను వెలికితీసి ప్రచురించింది. 1987 తర్వాత రాజీవ్‌గాంధీ బోఫోర్స్ కుంభకోణం దేశాన్ని కుదిపేసింది. ఆ సమాచారాన్ని తేవడంలో ప్రజాశక్తి ప్రముఖ పాత్ర వహించింది. హిందూ దినపత్రిక సహ సంపాదకునిగా ఉన్న ఎన్.రామ్ బోఫోర్స్ కుంభకోణం తాలూకా కీలక పత్రాలను తమ పత్రికలో ప్రచురించడానికి అప్పటి సంపాదకులు అంగీకరించనందున ఇతర పత్రికల ద్వారా విడుదల చేశారు. తెలుగులో ఆయన ప్రజాశక్తిని ఎంచుకున్నారు. బోఫోర్స్ వార్తల ఫీచరింగ్‌తో వచ్చిన ప్రజాశక్తి మార్కెట్లో పెద్ద సంచలనమైంది. ఆ నేపథ్యంలో 1989లో కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం వచ్చింది. రాష్ట్రంలోని తెలుగుదేశం ఓడిపోయి, కాంగ్రెస్ అధికారం చేపట్టడంతో ప్రజాశక్తి రాజకీయ బాధ్యత పెరిగింది. రాజకీయాంశాలతో పాటు పత్రిక ఆదాయాన్ని పెంచే అడ్వర్‌టైజ్‌మెంట్లు, ఇతర యంత్రాంగాన్ని పెంచుకోవడంపై కేంద్రీకరణ పెరిగింది.

1991లో దశమ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్.రామ్ ప్రజాశక్తి సాంకేతిక పద్ధతులను చూసి ఆనందాశ్చర్యాలు వెలిబుచ్చారు. చేతి కంపోజు నుంచి ఒకేసారి పేజినేషన్‌కు వెళ్లారంటే బూర్జువా దశను దాటి సోషలిస్టు దశలోకి ప్రవేశించారన్న మాట అని చమత్కరించారు. సుందరయ్య రాజకీయాలతో పాటు సాంకేతిక అభివృద్ధి గురించి తనతో తరచూ చర్చించేవారని, ప్రజాశక్తిని చూస్తుంటే ఆయన కలలు నిజమైనట్లు అనిపిస్తోందని రామ్ కరతాళధ్వనుల మధ్య అన్నారు. పదో వార్షికోత్సవానికి సోదర పత్రికల సంపాదకులందరూ హాజరై అభినందించారు.

కొత్త పుంతలు

విద్యుచ్ఛక్తి ఉద్యమంతో మొదలెట్టి ప్రజాశక్తి ప్రజా ఉద్యమాలతో, ప్రపంచీకరణ వ్యతిరేక పోరాటాలతో పూర్తిగా మమేకమైంది. పత్రికలో శీర్షికలు పెరుగుదలే కాక మరింత జనరంజకంగా మారాయి. యంత్రాంగం విస్తరించింది. చిరకాలంగా ఉన్న లోగో సహా అనేక మార్పులు జరిగాయి.

2001లో 20వ వార్షికోత్సవంలో తిరుపతి ఎడిషన్ మొదలైంది. ఇక ఆ తర్వాత చకచకా ఎడిషన్లు పెరిగాయి. ఖమ్మం, కర్నూలు, రాజమండ్రి, కరీంనగర్, శ్రీకాకుళం, ఒంగోలు ఎడిషన్లు వచ్చాయి. ఇంతేకాక వందల సంఖ్యలో కంప్యూటర్ కేంద్రాలు వెలిశాయి. జిల్లా సబ్ సెంటర్లు ఏర్పడ్డాయి. 2004 నుంచి జిల్లాల టాబ్లాయిడ్స్ కూడా మొదలయ్యాయి. సిబ్బంది పెరిగారు. పెరిగిన యంత్రాంగం, విస్తరించిన పునాది, మారిన ధృక్పథం ఇవన్నీ కలిసి ప్రజాశక్తిని తెలుగు పత్రికా లోకంలో ఒక విలక్షణ ప్రగతిశీల పత్రికను చేశాయి. ఫలితంగా దాని ప్రతిష్ట, ప్రజాదరణ పెరిగాయి. 1997లో విశాఖ ఎడిషన్ రాష్ట్రంలో మూడో ఎడిషన్‌గా, 2006 నవంబరు 7వ తేదీన శ్రీకాకుళం ఎడిషన్ రాష్ట్రంలో తొమ్మిదో ఎడిషన్‌గా, ఆ తర్వాత ఒంగోలు పది, అనంతపురం 11 ఎడిషన్‌గా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర విభజన అనంతరం నవ్యాంధ్రప్రదేశ్‌లో ప్రజాశక్తి కొనసాగుతోంది. తెలంగాణలో 2015 మార్చి 21 నుంచి 'నవ తెలంగాణ' పత్రికగా రూపాంతరం చెందింది.

ప్రజాశక్తి రజతోత్సవ సభలో పాల్గొన్న అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్, ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి (ఫైల్‌ఫొటో)

మరిన్ని ఎడిషన్లు

1994లో హైదరాబాదు ఎడిషన్ ప్రారంభమైంది. ఆ ప్రతిపాదనకు మొదట చాలా మంది భయపడ్డారు. కానీ అధునాతన సాంకేతిక సదుపాయాలతో సులభంగానే ఎడిషన్ ప్రారంభమైంది. జయప్రదంగా నడిచింది. ఇది తెలుగులో వామపక్ష పత్రికల చరిత్రలో కొత్త అధ్యాయం. తర్వాత కాలంలో ప్రత్యేక సంచికలు మరింత ఎక్కువగా వచ్చాయి. పత్రిక ఎనిమిది పేజీలైంది. శీర్షికలు పెరిగాయి. కంప్యూటర్ కేంద్రాలు పెరిగాయి. 1999లో పత్రిక కేంద్ర కార్యాలయం విజయవాడ నుంచి హైదరాబాద్‌కు మారింది.

అనంతలో ప్రజాశక్తి ఎడిషన్ ప్రారంభం

2017 ఆగస్టు 7వ తేదీ అనంతపురం జిల్లాలో ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అంతకు మునుపు కర్నూలు ఎడిషన్ కేంద్రంగా అనంతపురం జిల్లా పేజీలు ముద్రణ అయ్యేవి. జిల్లా పాఠకులకు ప్రజాశక్తిని మరింత చేరువ చేయాలన్న ఉద్ధేశంతో ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. కేవలం రెండు నెలల వ్యవధిలోనే ఎడిషన్ కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. అప్పటి సమాచార శాఖ మంత్రి, ఇప్పటి రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్సీ గేయానంద్, అప్పటి ప్రజాశక్తి ఎడిటర్ ఎంవిఎస్.శర్మతో పాటు పలువురు ప్రజాశక్తి అభిమానులు, పాఠకుల సమక్షంలో ఎడిషన్‌ను ప్రారంభించారు. అప్పటి నుంచి జిల్లాలోనే ప్రజాశక్తి పత్రిక ముద్రణ అవుతూ పాఠకులకు ఉదయాన్నే చేరుతోంది.

మరో మలుపు

1990 ప్రజాశక్తిలో మరో మలుపు. అందులో ఒకటి కంప్యూటర్ల ప్రవేశం. మరొకటి రంగురంగుల ప్రత్యేక సంచికల ప్రారంభం. అప్పటికే పలు దినపత్రికలు కంప్యూటర్లను ప్రవేశ పెట్టాయి. కాస్త ఆలస్యమైనా సమగ్రంగా ప్రజాశక్తి కంప్యూటరీకరణను చేపట్టింది. ఉద్యమ శ్రేయోభిలాషి కొండయ్య అందుకు దోహదపడ్డారు. 1999 మే 19 నుంచి కంప్యూటర్ మీద తేవాలనుకుంది. సిబ్బంది ఉత్సాహం వల్ల మే 1 నుంచే తేగలిగారు. ఇతర పత్రికలు మ్యాటర్ వరకూ కంప్యూటర్‌పై చేసి, లే అవుట్, పేస్టింగ్ చేసేవి. కానీ ప్రజాశక్తి ఒకేసారి పేజీనేషన్ చేయడం విశేషం. కంప్యూటర్ వ్యవస్థను లోతుగా అధ్యయనం చేసిన సిబ్బంది, బాధ్యులు అనేక నూతన ప్రక్రియలను అన్వేషించారు. ఆ విధంగా పత్రిక కొత్త ఆకర్షణ సంతరించుకోవడానికి దోహదపడ్డారు. 1990లో గోదావరి గైడ్ పేరిట పుష్కరాల ప్రత్యేక సంచిక వచ్చింది. ప్రజాశక్తి ప్రత్యేక సంచికలు ప్రతిష్టాత్మకంగా రావడానికి అది నాంది పలికింది.

గుత్తి కోట... నాటి చరిత్ర.. రాజుల వైభవం.. అనాటి ప్రజల జీవన విధానాన్ని తెలియజేసే అద్భుత కట్టడం. కళ్లు చెదిరి అబ్బురపరిచేలా అక్కడి కట్టాడాలు ఉన్నాయి. రాజుల పాలనను కళ్లుముందు నిలిపేలా కోట కన్పిస్తుంది. అలనాటి రతనాల సీమగా పిలువబడే నేటి రాయలసీమ చరిత్ర ప్రసిద్ధిగాంచినది గుత్తికోట. కర్నూలు, అనంతపురం జిల్లాల సరిహద్దులో గుత్తి పట్టణానికి తూర్పు దిశలో 300 మీటర్ల ఎత్తున కొండలపై నిర్మించిన గుత్తి కోట శతాబ్దాల చరిత్రకు ప్రతీకగా విలసిల్లుతోంది. ఆంధ్రుల పరాక్రమ వైభవానికి, శిల్పుల సాధ నిర్మాణ కళా కౌశలానికి సాక్షిగా నిలుస్తోంది.



ప్రభుత్వాలు స్పందిస్తే మరింత ప్రాచుర్యంలోకి...

ఇంతటి ఘన చరిత్ర ఉన్న గుత్తి కోట పరిరక్షణలో ప్రభుత్వాల నిర్లక్ష్యం ఉందనే చెప్పాలి. భావి తరాలకు చరిత్రను అందించాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. అందులోనూ గుత్తికోట లాంటి చరిత్ర కలగిన కోటను నేటి విద్యార్థులకు తెలియజేయాలి. గుత్తి కోట పరిరక్షణకు ఇప్పటి వరకు ప్రభుత్వాలు తీసుకున్న చర్యలు నామమాత్రమే అని చెప్పాలి. ఇక్కడి స్థానికులు, గుత్తికోట పరిరక్షణ కమిటీ నాయకులు మాత్రం సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తున్నారు. అయినా అక్కడి నుంచి పెద్దగా స్పందన రావడం లేదు. ప్రభుత్వాలు మారుతున్నాయి తప్పా గుత్తికోట పరిరక్షణకు పూర్తి స్థాయిలో చర్యలు మాత్రం తీసుకోవడం లేదు. చరిత్ర వైభవాన్ని తెలిపే గుత్తికోటను భవిష్యత్తు తరాలకు అందించే బాధ్యతను ప్రభుత్వాలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నాటి చరిత్ర వైభవం
గుత్తికోట నిర్మాణం

- ◆ కళ్లు చెదిరేంతలా కట్టడాలు
- ◆ నేటికీ చెక్కుచెదరని నిర్మాణాలు
- ◆ ప్రభుత్వం స్పందిస్తే పర్యాటక కేంద్రంగా

ప్రజాశక్తి-గుత్తి

గుత్తి కోట మూడు వైపులా భారీ విస్తీర్ణంలో నిర్మించారు. ప్రారంభంలోనే పెద్ద కందకం ఉన్నట్లు సాక్ష్యంగా కోట ప్రారంభం అవుతుంది. దీన్ని దాటిన తరువాత సింహద్వారం, నగరేశ్వర ఆలయం కూడా చెక్కు చెదరలేదు. రెండవ ద్వారం దాటి పైకి వెళ్లగానే సైనికుల కవాతుకు ఉద్దేశించిన విశాలమైన మైదానం ఉంది. అక్కడే గజశాలలు, అశ్వశాలలు ఉన్నాయి. గుర్రాలు, ఏనుగులు నీరు తాగడానికి పెద్ద బావి ఉంది. మరికొన్ని ద్వారాలు దాటితే రాజోద్యుగుల నివాస గృహాల ఆనవాళ్లు కనిపిస్తాయి. కోటలో హిందూ రాజులు నాట్యశాల గానూ, మహమ్మదీయుల మసీదు గానూ ఉపయోగించే రంగమండపం ఉంది. వాటిలో వర్ణ చిత్రాలు నేటికీ వన్నె తగ్గలేదు. మండపం దాటగానే రాజకీయ సౌందర్యాన్ని పుచ్చుకున్న ఒక మండపం ఉంది. దాన్ని బేగం మహల్ లేదా భోగం మహల్ అంటారు. దాని సమీపంలో మురారిరావుగద్దె, సభా భవనం తదితర భవనాలు ఉన్నాయి. దీన్ని దాటాక ఖిల్లా అనే శిఖరాగ్ర భాగం ఉంది. అక్కడి నుంచి చూస్తే చుట్టూ 50 కిలోమీటర్ల వరకు కనిపిస్తుంది. పద్ధతి ప్రకారం శత్రువులను దెబ్బతీయడానికి అనుగుణంగా కోటను నిర్మించారు. ప్రాకారంపై నుంచి శత్రువులకు కనిపించకుండా దాక్కొని కోట దెబ్బతినకుండా రాళ్లు దొర్లించడానికి వీలుగా నిర్మాణం జరిగింది. దుర్గంలో మంచినీటికి 101 బావులు ఏర్పాటు చేశారు. ఈ దుర్గం నిర్మాణం వైశిష్ట్యాన్ని చూసిన విల్స్ అనే చరిత్రకారుడు క్షామం, మోసం ఇవి రెండూ మాత్రమే దుర్గాన్ని లొంగదీయగలవని తన పుస్తకంలో వాఖ్యానించాడు.

గుత్తికోటలో కోడిగుడ్డు బావి

రంగమండపం..

చరిత్ర ఇలా...

గుత్తికోటకు చరిత్ర ఘనంగానే ఉంది. ఇక్కడ తొలి శాసనాలు కన్నడం, సంస్కృతంలో ఉన్నాయి. అవి 7వ శతాబ్ధం నాటివని అంచనా. ఒక శాసనంలో ఈ కోట పేరు గధగా ఇవ్వబడింది. విజయనగర చక్రవర్తి బుక్కరాయల శాసనంలో గుత్తి కోట దుర్గ రాజముగా కీర్తించబడింది. క్రీస్తు పూర్వం 2005 నుంచి 900 వరకు గుత్తి దుర్గంలో జన నివాసాలు ఉన్నట్లు ఆధారాలు ఉన్నాయి. రాతి యుగం అవశేషాలు కొన్ని తవ్వకాల్లో బయటపడ్డాయి. అలనాటి మనుషులు నివాసం ఉన్న గుహలను బ్రిన్ పూల్ అనే బ్రిటిష్ వ్యక్తి బహిరంగ పరిచాడు. అనాటి పనిముట్లు శిథిలాలు ఉరవకొండ మండలంలోని లత్తవరం, విడపనకల్లు మండలంలోని కరకముక్కల ప్రాంతాల్లో కూడా బయటపడ్డాయి. క్రీ.పూ.260 నుంచి మాత్రం దీని విశేషాలు క్రమ పద్ధతిలో వెలుగులోకి వచ్చాయి.

ఈ ప్రాంతాన్ని క్రీ.పూ.220 నుంచి 200 వరకు శాతవాహనులు పాలించినట్లు తెలుస్తోంది. అనంతరం బాదామి చాళుక్యులు, రాష్ట్రకూటులు, పశ్చిమ గంగమ రాజులు, పశ్చిమ చాళుక్యులు పాలించారు. కాగా కోట గోడను 11, 12వ శతాబ్దంలో చాళుక్యులు నిర్మించినట్లు తెలుస్తోంది. కోటలో కనిపించే సంస్కృత శ్లోకాన్ని బట్టి హరిహర బుక్కరాయలు గుత్తిని రాజధానిగా చేసుకుని పాలించినట్లు తెలుస్తోంది. బుక్కరాయల కాలంలోనే కోట కీర్తని సంతరించుకుందని తెలుస్తోంది. విజయనగర రాజుల హయాంలో కోటతో గొప్ప వెలుగు పొందింది. నరసింహరాయులు హయాం నుంచి వారి స్వాధీనంలో ఉన్నట్లు తెలుస్తోంది. విజయనగర పాలకుల చిహ్నామైన గజలక్ష్మి చిత్రం అన్ని ద్వారాలపై ప్రముఖంగా కనిపిస్తుంది. రాయల మరణానంతరం వారసత్వ తగాదాల వివాదంలో గుత్తి కోటకు చాలా ప్రాముఖ్యత ఏర్పడింది. అప్పాజీగా ప్రసిద్ధుడైన తిమ్మరుసు తన బాల్యాన్ని గుత్తిలో గడిపినట్లు ఆధారాలు ఉన్నాయి. విజయనగర రాజుల వివాదంలో సామ్రాజ్యానికి వారసులైన సదాశివరాయలను మంత్రి శలకం తిమ్మయ్య కుట్రచేసి ఈ కోటలోనే బంధించాడు. తరువాత రామరాయలు గుత్తిపై దండెత్తి వచ్చి సదాశివరాయులను విడిపించాడు.

గుత్తిలోని ఎనుగుల శాల..

విజయనగర సామ్రాజ్య పతనానంతరం బీజాపూర్ నవాబులు పాలించారు. క్రీ.పూ.1650 ప్రాంతంలో నల్గొండ నవాబులు కుతుబ్ షాహి అధికారులైన మీర్ జుంబ్లా అనేక నెలలు ముట్టడి తరువాత కోటను స్వాధీనం చేసుకొన్నారు. అనంతరం ఔరంగజేబు దాడుల్లో గుత్తి మొగలాయిల వశమైంది. క్రీ.పూ.1750 ప్రాంతంలో మరాఠీరాజు గుత్తిని స్వాధీనం చేసుకొన్నాడు. క్రీ.శ 1762లో హైదర్ ఆలీ గుత్తిపై దండెత్తి ఆరు నెలలు ముట్టడి సాగించినా గెలుపొందలేక వెనుదిరిగి మరో దండయాత్రలో స్వాధీనం చేసుకొన్నాడు.

2017 ఆగస్టు 7వ తేదీ ప్రజాశక్తి ఎడిషన్ మొదటి పత్రికను విడుదల చేస్తున్న అప్పటి ప్రజాప్రతినిధులు, అధికారులు, కవులు, ప్రజాశక్తి సిబ్బంది

అనంతలో ప్రజాశక్తి ఎడిషన్

ప్రజాశక్తి దినపత్రిక అభివృద్ధి క్రమంలో భాగంగా 2017 ఆగస్టు 7వ తేదీ అనంతపురం జిల్లాలో ఎడిషన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. అంతకు మునుపు కర్నూలు ఎడిషన్ కేంద్రంగా అనంతపురం జిల్లా పేజీలు ముద్రణ అయ్యేవి. జిల్లా పాఠకులకు ప్రజాశక్తిని మరింత చేరువ చేయాలన్న ఉద్దేశంతో ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. కేవలం రెండు నెలల వ్యవధిలోనే ఎడిషన్ కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. అప్పటి సమాచార శాఖ మంత్రి ప్రస్తుత ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్సీ డా॥గేయానంద్, అప్పటి కలెక్టర్ వీరపాండియన్, ఎస్పీ అశోక్‌కుమార్,పాటు పలువురు ప్రజాశక్తి అభిమానులు, పాఠకుల సమక్షంలో ఎడిషన్‌ను ప్రారంభించారు. అప్పటి నుంచి జిల్లాలోనే ప్రజాశక్తి పత్రిక ముద్రణ అవుతూ పాఠకులకు ఉదయాన్నే చేరుతోంది. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో సైతం ఒక్క రోజు కూడా పత్రిక ముద్రణను ఆపకుండా పాఠశాలకు చేరవేసింది.

ప్రజాశక్తి ప్రింటింగ్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న అప్పటి మంత్రి, ఇప్పటి ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

సాంకేతిక విద్యలో కలికితురాయి ఎస్‌విఐటి

◆ న్యాక్, అటానమస్ గుర్తింపు పొందిన కళాశాల
◆ విద్య, ఉపాధి కల్పనలో ముందడుగు
◆ విద్యార్థుల సమగ్రాభివృద్ధే లక్ష్యం
◆ ఎస్‌విఐటి కరస్పాండెంట్ విబిఆర్.శర్మ

ప్రజాశక్తి- రాప్తాడు

సాంకేతిక విద్యాబోధనలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆధునిక పద్ధతులను పాటిస్తూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా, నూతన పారిశ్రామికవేత్తలుగా తయారయ్యేలా ప్రోత్సహిస్తూ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఇంజినీరింగ్ విద్యార్థులను తీర్చిదిద్ది సాంకేతిక విద్యలో కలికితురాయిగా నిలుస్తోంది రాప్తాడు మండలంలోని హంపాపురం వద్ద ఉన్న శ్రీవెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాల(ఎస్‌విఐటి). కళాశాలలో ఆధునిక మౌలిక సదుపాయాలు పాటించినందుకు అనతి కాలంలో ఎస్‌విఐటి ఇంజినీరింగ్ కళాశాల నేషనల్ అక్రిడిటేషన్(న్యాక్), స్వయం ప్రతిపత్తి (అటామస్) సాధించి ఖ్యాతి గడించింది. 2024-25 విద్యా సంవత్సరంలో ఎస్‌విఐటిలో విద్యనభ్యశించిన 300కు పైగా విద్యార్థులు ప్రముఖ కార్పొటేట్ కంపెనీలైన విప్రో, టెక్ మహేంద్ర, హెచ్‌సిఎల్, అసెంచర్, తదితర కంపెనీల్లో ఉన్నత ఉద్యోగాలు సాధించారు. అందుకే ఎస్‌విఐటి కళాశాల సాంకేతిక విద్యలో ప్రథమ స్థానంలో నిలుస్తుందని చెప్పవచ్చు.

ఎస్‌విఐటి కరస్పాండెంట్
విబిఆర్.శర్మ

ఎస్‌విఐటి ప్రస్థానం ఇలా..

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సాంకేతిక విద్యను చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో పూర్వం శ్రీవెకంటేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రస్తుతం శ్రీవెంకటేశ్వర లక్ష్మీనరసింహ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీవెంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజ్(ఎస్‌విఐటి ఇంజినీరింగ్ కళాశాల)ను స్థాపించారు. అనంతపురం నగరానికి 15 కిలోమీటర్ల దూరంలో రాప్తాడు మండలం హంపాపురం వద్ద జాతీయ రహదారి ఎన్‌హెచ్-44ను ఆనుకొని సుమారు 15 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో ఆధునిక వసతులతో 2009 సంవత్సరంలో ఎస్‌విఐటి ఏర్పాటైంది.

అందిస్తున్న కోర్సులు..

ఎస్‌విఐటి కళాశాల ద్వారా ప్రస్తుతం అండర్ గ్రాడ్యుయేషన్ కింద బి.టెక్‌లో 7 కోర్సులు అందుబాటులో ఉన్నాయి. అందులో ప్రధానంగా సిఎస్ఇ, సిఎస్ఎం, ఈసీఈ, ట్రిపుల్‌ఈ, మెకానికల్, సివిల్ ఇంజినీరింగ్ కోర్సులు అందిస్తుంది. అలాగే ఎం.టెక్ విద్యలో విఎల్ఎస్ఐ, ఎంబెడెడ్ సిస్టమ్, ప్రొడక్షన్ ఇంజినీరింగ్, సిఎస్ఇ, సిఎస్ఇ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ట్రిపుల్‌ఈ ఎలక్ట్రికల్, పవర్ సిస్టమ్స్ కోర్సులు ఉన్నాయి.

ఎస్‌విఐటి వైస్ ప్రెసిడెంట్
వెన్నపూస రవీంద్రారెడ్డి

మౌలిక సదుపాయాలు..

ఎస్‌విఐటి కళాశాలను సుమారు 15 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో ఏర్పాటు చేశారు. అలాగే అధునాతన తరగతి గదులు, అనుభవజ్ఞులైన అధ్యాపకుల ద్వారా విద్యాభోదన, ప్రత్యేక ల్యాబ్స్, కంప్యూటర్ ల్యాబ్, ప్రయెగశాలలు, క్రీడా మైదానం, 16వేల జర్నల్స్ ఉన్న లైబ్రరీ, ఆహ్లాదకర వాతావ రణంలో బాల, బాలికలకు ప్రత్యేక హాస్టల్ సౌకర్యం, నిరంతరం యాజమాన్య పర్యవేక్షణ ఉంటుంది. ఇక డే స్కాలర్ విద్యార్థుల కోసం అనంతపురం, ధర్మవరం, బత్తలపల్లి నుంచి బస్సు సౌకర్యం కల్పిస్తు న్నారు. ఈ క్రమంలోనే ఎస్‌విఐటి కళాశాలకు న్యాక్, ఐఎస్ఒ సర్టిఫికెట్ దక్కాయి.

ఎస్‌విఐటి ప్రెసిడెంట్
బివి.కృష్ణారెడ్డి

ఉత్తీర్ణత.. ఉపాధి కల్పన..

శ్రీవెంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో క్రమశిక్షణతో కూడిన విద్యాభోదన అందిస్తున్నారు. దీంతో ఏటా అనంతపురం జెఎన్‌టియు పరిధిలోని అన్ని కళాశాలల కంటే ఎస్‌విఐటి కళాశాల విద్యార్థులు మెరుగైన ఉత్తీర్ణత సాధిస్తున్నారు. అందులో భాగంగా ఈ విద్యా సంవత్సరం నుంచి ఎస్‌వి ఐటి కళాశాలకు యూనివర్శిటీ గ్రాంట్ కమిషన్ స్వయం ప్రతిపత్తి(అటానమస్) కళాశాలగా గుర్తింపు దక్కింది. భవిష్యత్తులో నిర్వహించే అన్ని పరీక్షలు కూడా అనంతపురం జెఎన్‌టియు కాకుండా ఎస్‌వి ఐటి కళాశాల స్వీయ పర్యవేక్షణలో నిర్వహించకోనుంది. ఎస్‌విఐటిలో విద్యనభ్యశించిన ప్రతి విద్యార్థి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సాధించేలా ప్లేస్‌మెంట్ సెల్‌ను బలోపేతం చేశారు. ఇప్పటికే ప్రముఖ కార్పొరేట్ కంపెనీలతో అవగాహన ఒప్పంద చేసుకోవడంతో 2024-2025 విద్యా సంవత్సరంలో ఒక్కటే 300 మందికి పైగా విద్యార్థులు ప్రముఖ కార్పోరేట్ సంస్థల్లో ఉద్యోగాలు సాధించారు.

ఎస్‌విఐటి మేనేజింగ్ డైరెక్టర్
వెన్నపూస రమాకాంత్‌రెడ్డి

ఎస్‌విఐటి కళాశాలలోని కంప్యూటర్ ల్యాబ్

క్రీడలు..సామాజిక కార్యక్రమాలు..

ఎస్‌విఐటి కళాశాల విద్యార్థులు విద్యలోనే కాకుండా క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక కార్యక్రమాల్లో తర్ఫీదు ఇస్తారు. అధునాతన క్రీడా మైదానం ఉంది. ప్రత్యేక ఫిజికల్ డైరెక్టర్, ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి కోఆర్డినేటర్లు నిరంతరం అందుబాటులో ఉంటారు. దీంతో విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండడంతో పాటు క్రీడాకారులు, సామాజిక కార్యకర్తలుగా తయారవుతున్నారు. అందువల్ల ఎస్‌విఐటి ర్యాంగింగ్ రహిత కళాశాలగా పేరుగాంచింది.

యాజమాన్యం గురించి..

శ్రీవెంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ టీమ్‌లో విద్యారంగంలో విశేష అనుభవం, ఎంతో మందిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దిన శ్రీసత్యసాయి జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలల అధినేత అయిన విబిఆర్.శర్మ కరస్పాడెంట్, కార్యదర్శిగా ఉన్నారు. అలాగే నిర్మాణ రంగంలో విశేష అనుభవం ఉన్న ఎస్‌విఆర్ ఇన్‌ఫ్రా ప్రాజెక్టు అధినేత బివి.క్రిష్ణారెడ్డి అధ్యక్షులుగా, సామాజిక, రాజకీయ రంగంలో విశేష అనుభం ఉన్న వెన్నపూస రవీంద్రారెడ్డి ఉపాధ్యక్షులుగా ఉన్నారు. వీరందరి అలోచనలను మేలవించి విద్యార్థులు, ఎస్‌విఐటి కళాశాల అభివృద్ధికి స్వీయ పర్యవేక్షణ అడ్మినిస్ట్రేషన్ చేసే వెన్నపూస రమాకాంత్‌రెడ్డి మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్నారు. వీరందరి లక్ష్యం ఒక్కటే.. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇంజినీరింగ్ విద్యను చేరువ చేసి వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపొందించి, యువ పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడం, వారిని దేశ అభివృద్ధిలో భాగస్వా మ్యం చేయడమే. అందుకే శ్రీ వెంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అనంతపురం జిల్లాకు కలికితురాయిగా నిలచింది.

ఎస్‌విఐటి కళాశాలలోని లైబ్రరీ

గ్రామీణ విద్యార్థులకు మెరుగైన విద్య

'గోల్డెన్ బెల్స్' కరస్పాండెంట్ కె.రమాదేవి, డైరెక్టర్ కె.వెంకట్రామిరెడ్డి

ప్రజాశకి-ఆత్మకూరు

గ్రామీణ విద్యా ర్థులకు మెరుగైన విద్యను అందించేందుకే గోల్డెన్ బెల్స్ ఇంగ్లీస్ మీడియం హైస్కూల్ ప్రారంభించామని కరస్పాడెంట్ కె.రమాదేవి, డైరెక్టర్ కె.వెంకట్రామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాశక్తితో వారు మాట్లాడుతూ గ్రామీణ, వెనుకబడిన విద్యార్థులకు ఏకాగ్రత పెంపుదల చేసే కొద్దీ ఎక్కువ జ్ఞాన సముపార్జణ సాధించవచ్చని 'స్వామి వివేకానంద' చెబుతారన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని ఆత్మకూరు మెయిన్ రోడ్డులో గోల్డెన్ బెల్స్ ఇంగ్లీస్ మీడియం హైస్కూల్‌ను ప్రారంభించామన్నారు. తమ పాఠశాలలోని ప్రతి విద్యార్థీ మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఎనలేని కృషి చేస్తున్నామన్నారు. అందుకు అనుగుణంగా తమ పాఠశాలలో సుశిక్షతులైన ఉపా ధ్యాయులతోపాటు ప్రశాం తమైన వాతావరణం, పచ్చని చెట్ల మధ్య విద్యాభోదన చేస్తున్నామన్నారు. ముఖ్యంగా విద్యార్థుల్లో ఏకాగ్రత పెంచితే మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు. ఈ సందర్భంగానే 2024-25 విద్యాసంవత్సరం పదో తరగతి ఫలితాల్లో 95 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు. కార్పొరేట్ పాఠశాలకు మిన్నగా తమ పి.జాహ్నవి 600 మార్కులుగాను 526 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలచినట్లు తెలిపారు. అదేవిధంగా ఎల్.హేమంత్ 445 మార్కులు సాధించి ద్వితీయ టాపర్‌గా నిలిచాడన్నారు. రాబోయే విద్యాసంత్సరం మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామన్నారు.

గోల్డెన్ బెల్స్ స్కూల్ కరస్పాండెంట్ రమాదేవి, డైరెక్టర్ కె.వెంకట్రామిరెడ్డి

ఆత్మకూరులోని గోల్డెన్ బెల్స్ పాఠశాల

జాహ్నవి - 526/600

ఎల్.హేమంత్- 445/600

2020 నవంబర్ 6వ తేదీన విజయవాడ సమీపంలోని తాడేపల్లి అమరారెడ్డి కాలనీలో నూతనంగా నిర్మించిన ప్రజాశక్తి ప్రధాన కార్యాలయం 'ప్రజాశక్తి భవనం' ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బివి.రాఘవులు

ఉన్నత ప్రమాణాలతో కార్పొరేట్ విద్య

'హోలీ స్పిరిట్' కరస్పాండెంట్ జోస్పిన్

ప్రజాశక్తి-ఆత్మకూరు

అపార అనుభవం ఉన్న ఉపాధ్యాయులతో విద్యాబోధన చేయిస్తూ విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందిస్తున్నట్లు స్థానిక కళ్యాణదుర్గం రోడ్డులోని హోలీ స్పిరిట్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ సోస్ప్రిన్, ప్రిన్సిపాల్ సిసిల్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాశక్తితో ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఉన్నత విద్యాబోధనతో ఉన్నత ప్రమాణాలు, నైతిక విలువలు, క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా, రాష్ట్రస్థాయిలో అవార్డులు పొందినట్లు తెలిపారు. గతంలో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ఎంతోమంది పేద విద్యార్థులకు ఫీజులు చెల్లించకున్నా విద్యను అందించామన్నారు. ఏటా వందశాతం ఉత్తీర్ణతతో ఫలితాలు సాధిస్తున్నట్లు వివరించారు. 2024-25 విద్యా సంవత్సరం పదో తరగతి పరీక్ష పలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించడమేగాక మండలంలో టాప్ మార్కులతోపాటు జిల్లాస్థాయిలో అత్యధిక మార్కులు సాధించినట్లు తెలిపారు. ఎన్.అంకిత 600 మార్కులుకు 587, పి.బాలనరసింహారెడ్డి 579 మార్కులు, ఇ.పోలన్న 569 మార్కులు, వై.చరితారెడ్డి 524 మార్కులు సాధించి తమ పాఠశాల టాపర్స్‌గానే కాకుండా మండల, జిల్లా టాపర్లుగా నిలిచినట్లు తెలిపారు. ఇందుకు కృషి చేసిన విద్యార్థులు, సహకరించిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను స్థానిక ఎమ్మెల్యే పరిటాల సునీతతోపాటు పూర్వపు కలెక్టర్ వి.వినోద్‌కుమార్ అభిందించారన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ ప్రధానమన్నారు. సులభంగా, ఇంగ్లీష్ చదవడం, రాయడంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. నగర నడిబొడ్డున సొంత భవనం, అధునాతన లైబ్రరీ, ల్యాబ్, కంప్యూటర్ లైబ్రరి సదుపాయం కల్పించామన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు కంటే గ్రామీణ విద్యార్థులకు 20 శాతం తక్కువకే విద్యను అందిస్తున్నామన్నారు. పాఠ్య పుస్తకాలు, షూస్ అందజేస్తున్నట్లు తెలిపారు. సాధారణ ఫీజులతో వ్యాపార దృష్టితో కాకుండా సామాజిక బాధ్యతగా విద్యను అందించాలన్నదే లక్ష్యంగా నడుతుపుతున్నట్లు వివరించారు.

ఎన్.అంకిత 587 (600) | పి.బాలనరసింహారెడ్డి 579 (600) | ఇ.పోలన్న 569 (600)

విద్యార్థులను సన్మానిస్తున్న ఎంఇఒ నరసింహారెడ్డి

హోలీ స్పిరిట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల



తక్కువ ఫీజుతో కార్పొరేట్ స్థాయి విద్య

'లిటిల్ ఏంజిల్స్' స్కూల్ కరస్పాడెంట్ సి.శివానంద

ప్రజాశక్తి-ఆత్మకూరు

ఆత్మకూరు మండల కేంద్రంలోని లిటిల్ ఏంజిల్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో తక్కువ ఫీజుతో కార్పొరేట్ స్టాయి విద్యను అందిస్తున్నట్లు కరస్పాడెంట్ సి.శివానంద తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ సేవాభావంతో కూడిన విద్యను అందించాలన్న లక్ష్యంతోనే లిటిల్ ఏంజిల్స్ స్కూల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తమ స్కూల్‌కు మండల కేంద్రం నుంచే కాకా ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల్లోని రైతుల పిల్లలు వచ్చి విద్యను అభ్యసిస్తున్నారన్నారు. వారికి ఆంగ్ల భాషా పరిజ్ఞానాన్ని పెంపొందించాలన్న లక్ష్యంతో ప్రత్యేకంగా స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు నిర్వహిస్తున్నామన్నారు. అంతేగాకుండా విశాలమైన ఆటస్థలంలో క్రీడాపోటీలు నిర్వహిస్తూ విద్యార్థులను మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సులభ పద్ధతిలో, అర్థమయ్యేలా పాఠ్యాంశాలను బోధిస్తున్నామన్నారు. బస్సు సౌకర్యంతోపాటు ఎలాంటి పొల్యూషన్ సమస్య లేకుండా ఆహ్లాదకర వాతావరణంలో విద్యను అందిస్తున్నామన్నారు. నర్సరీ నుండి 8వ తరగతి వరకూ తరగతులు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

లిటిల్ ఏంజిల్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల, (ఇన్‌సెట్‌లో) కరస్పాండెంట్ సి.శివానంద

ప్రజాశక్తి మార్గదర్శి ఎం.హెచ్



ఎంహెచ్ అని అందరూ ఆప్యాయంగా పిలుచుకునే మోటూరు హనుమంతరావు... పీడిత, తాడిత ప్రజల కోసం తన కలాన్ని, గళాన్ని, యావజ్జీవితాన్ని అర్పించిన కమ్యూనిస్టు, గొప్ప మానవతావాది. కామ్రేడ్ ఎం.హెచ్ భౌతికంగా మనల్ని వీడి రెండు పదులు దాటినా, ఆయన నెలకొల్పిన విలువలు, ప్రమాణాలు, ఆచరణ రాబోయే తరాలకు ఎంతైనా ఆదర్శప్రాయం, అనుసరణీయం అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి. 80, 90 దశకాల్లో ప్రజాశక్తిలో చేరినటువంటి నాలాంటి వారికెందరికో గురుతుల్యులు. ఆప్యాయత, అనురాగం, సౌశీల్యం మూర్తీభవించిన వ్యక్తి. ఆయన మార్గదర్శకత్వంలో పనిచేస్తూ ఆ ఆప్యాయత, అభిమానాలను చూరగొనే అవకాశం లభించింది. ఆ జ్ఞాపకాలు, అనుభవాలు ఎప్పటికీ మరచిపోలేనివి.

1989లో ప్రజాశక్తిలో నేను చేరడానికి ముందు విశాఖలో ఆయనను కలుసుకోవడం జరిగింది. నా చదువు పూర్తయిన తరువాత ఏం చేయాలి అనుకుంటున్న తరుణంలో 'ప్రజాశక్తి పత్రికలో పనిచేస్తావా?' అంటూ ఆంధ్రా యూనివర్సిటీలో విద్యార్థి ఉద్యమ సహచరుడు, మిత్రుడి నుంచి ఓ ఉత్తరం అందింది. అందుకు 'సరే' అన్నాను. జనవరి 26వ తేదీ పార్టీ త్రివేండ్రం మహాసభ తీర్మానాల గురించి వివరించేందుకు ఎం.హెచ్ విశాఖ వస్తున్నారు. ఆయనను ఒకసారి కలవమని మిత్రుడు చేసిన సూచన మేరకు వెళ్లి కలిశాను. 'ఏం చదువుకున్నావు?' అని అడిగారు. నా డిగ్రీలు గురించి చెప్పాక... 'బి.ఇడి చేశానంటున్నావు. రేపు టీచర్ ఉద్యోగం వస్తే వెళ్లిపోతావు. అప్పుడు నీకు తర్ఫీదు ఇచ్చి, నీ కోసం వెచ్చించిన శ్రమ అంతా వృథానే కదా!' అని అడిగారు. 'లేదు, ప్రజాశక్తిలోనే ఉంటా'నని చెప్పాను. 'తొందరేమీ లేదు. ఇంటికెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓకే అనుకుంటే, నేరుగా విజయవాడలో ప్రజాశక్తి కార్యాలయానికి వచ్చేయ్' అని చెప్పారు. ఆ ప్రకారమే కుటుంబ సభ్యులకు విషయం చెప్పి చిన్న సూట్‌కేసులో దుస్తులు సర్దుకుని విజయవాడ వచ్చాను. ఎడిటోరియల్ బోర్డులో జనరల్ డెస్కు, మొఫసిల్ డెస్కు రెండే ఉండేవి. జర్నలిజంలో ఇప్పటిలా ప్రత్యేక శిక్షణ ఏమీ ఉండేది కాదు. ఎవరైనా పని చేయడం ద్వారా వృత్తిలో మెలకువలను నేర్చుకోవాల్సిందే. అప్పట్లో మొఫసిల్ డెస్కులో ఉద్యమ వార్తలను కంపైల్ చేసేటప్పుడు గుంటూరు జిల్లాకు చెందిన తుళ్లూరును కృష్ణా జిల్లాలో పేర్కొనడం జరిగింది. ఇది అవగాహనా రాహిత్యం వల్ల జరిగిన పొరపాటు. దీనిపై వెంటనే గుంటూరు జిల్లా పార్టీ బాధ్యులు ఫోన్ చేసి 'తుళ్లూరు ఎక్కడ ఉందో కూడా తెలియదా?' అంటూ ఒకింత కటువుగానే మాట్లాడారు. ఆ తరువాత ఎడిటర్ గారి దృష్టికి ఈ విషయం వెళ్లింది. ఆయన పిలిచారు. ఏమంటారోనని భయం భయంగానే వెళ్లా. 'గడ్డెన్నా! ప్రదేశాలు, వ్యక్తుల పేర్లు, హోదాలు రాసేటప్పుడు ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకోవాలి....' అంటూ నా తప్పును చాలా సున్నితంగా ఎత్తి చూపారు. అంతకు ముందు వచ్చిన ఫోన్‌కాల్‌తో చెదిరిన నా మనసు ఆయన మాటలు ఎంతో ఊరటనిచ్చాయి. ఈ తప్పు జరగకుండా నివారించలేకపోయానే అన్న పశ్చాత్తాపం నాలో కలిగింది. సిబ్బంది తప్పులు చేసినప్పుడు వాటిని సరిదిద్దేందుకు ఎంతో ఓపికగా యత్నించేవారు. స్వీయ క్రమశిక్షణ, కష్టించి పని చేసే తత్వాన్ని సిబ్బందికి అలవర్చడంలో ఆయన ప్రత్యేక శ్రద్ధ పెట్టేవారు. సుందరయ్యనగర్ నుంచి సైకిల్‌పై ఆఫీసుకు వెళ్లేటప్పుడు గేటు దగ్గర నిల్చొని నవ్వుతూ పలకరించేవారు. పాత తరం కమ్యూనిస్టులు, పార్టీ సీనియర్ కార్యకర్తలు ఎవరు వచ్చినా ఎంత బిజీగా ఉన్నప్పటికీ వారికి సమయం ఇచ్చేవారు. వారిని గేటు దాకా వచ్చి రిక్షా ఎక్కించి సాగనంపేవారు. కమ్యూనిస్టు ఉద్యమంలో చీలికల ప్రభావం పత్రికపై కూడా పడింది. పాత తరానికి కొత్త తరానికి మధ్య అంతరం ఏర్పడింది. పాత తరం తగ్గిపోతున్నది. ఆ బాధ్యతను అందుకోవడానికి కొత్త తరం తగినంతగా రావడం లేదు. ఆ పరిస్థితుల్లో విద్యార్థి ఉద్యమం నుంచి ఒక తరంగం వచ్చింది. వారిని రాజకీయంగా చైతన్య పరుస్తూ, వృత్తిపరమైన మెలకువలు నేర్పుతూ ఆ అంతరాన్ని పూడ్చడంలో ఎం.హెచ్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ప్రజాశక్తి ఆర్థికంగా తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొన్నప్పుడు సిబ్బంది జనరల్ బాడీ సమావేశం నిర్వహించి పరిస్థితిని వివరించి, పత్రికను నిలబెట్టాల్సిన ప్రాధాన్యత గురించి నొక్కి చెప్పారు. పత్రికను ఆదుకునేందుకు ఆనాడు సుందరయ్య గారి ప్రేరణతో తమ ఆస్తులను అమ్మి ఇచ్చిన డివి సుబ్బారావు వంటి త్యాగమయులను ఆయన గుర్తు చేశారు. ఆ వివరణతో కష్ట కాలంలో పత్రికను నిలబెట్టేందుకు వేతనాలను కొంత తగ్గించుకునేందుకు సిబ్బంది స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. సిబ్బందిని విశ్వాసంలోకి తీసుకోవడం, వారిలో సామాజిక, రాజకీయ చైతన్యం తీసుకువచ్చేందుకు ఎం.హెచ్ నిరంతరం ప్రయత్నించేవారు. మరో వైపు ఆయన రచనా వ్యాసంగం ఒక ప్రవాహంలా సాగిపోయేది. అమెరికా సామ్రాజ్యవాదంపై ఆయన కలం నిప్పులు చెరిగేది. సోవియట్ యూనియన్ పతనమైనప్పుడు సోషలిజం అజేయమంటూ ఆయన రాసిన వ్యాసాలు, సందేహాలు –సమాధానాలు వంటి శీర్షికలు వామపక్ష శ్రేణులను అమితంగా ఆకట్టుకునేవి. రాజ్యసభ సభ్యుడిగా, రాజకీయ సంపాదకుడిగా, ఉద్యమకారుడిగా అన్నింటా ఆయనది అందెవేసిన చేయి. పత్రికకు మార్గదర్శిగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమైనవి.

ప్రజాశక్తికి మార్గదర్శకులు, స్ఫూర్తి ప్రదాతలుగా నిలిచిన ఎం.హెచ్.బొమ్మారెడ్డిని ఈ సందర్భంగా స్మరించుకోవడం ఎంతైనా సముచితం. వారు చూపిన విలువలను, నెలకొల్పిన ఉన్నత సంప్రదాయాలను ముందుకు తీసుకెళ్లడమే వారికి అర్పించే నిజమైన నివాళి.

అన్ని రంగాల్లో జెఎన్‌టియు ముందడుగు

జెఎన్‌టియు వైస్ ఛాన్స్‌లర్ హెచ్.సుదర్శన్‌రావు

- ♦విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య
- ♦రెండు వేల మార్కు దాటిన విద్యార్థుల సంఖ్య
- ♦జెఎన్‌టియు వైస్ ఛాన్స్‌లర్ హెచ్.సుదర్శన్‌రావు

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం జెఎన్‌టియు అన్ని రంగాల్లో ముందడుగు వేస్తూ అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. దీనిని మరింత అభివృద్ధి చేసేలా మరిన్ని చర్యలు తీసుకుంటున్నామని వైస్ ఛాన్స్‌లర్ హెచ్.సుదర్శన్‌రావు పేర్కొన్నారు. అనంతపురం జెఎన్‌టియులో జరుగుతున్న అభివృద్ధి అంశాలపై ప్రజాశక్తికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన వివరించారు.

ప్రశ్న : అనంతపురం జెఎన్‌టియు అభివృద్ధి కార్యక్రమాలు ఏమి నడుస్తున్నాయి. ?

విసి: అనంతపురం జెఎన్టీయుని అత్యుత్తమ సాంకేతిక విద్యాలయంగా మార్చేందుకు అవసరమైన అన్ని రకాలు చర్యలు చేపడుతున్నాం. ఇప్పటికే స్వయం పోషక విశ్వవిద్యాలయంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం. అందులో భాగంగా జెఎన్‌టియు పరిధిలోని కలికిరి, అనంతపురం ,పులివెందుల, ఓటిపిఆర్ఐ కళాశాల్లో అడ్మిషన్ల సంఖ్యను పెంచనున్నాం. నాలుగు క్యాంపస్‌లలో కలిపి మొత్తం 24 వేల మంది విద్యను అభ్యసించేలా మార్పులు తీసుకురావాలన్నది లక్ష్యం. తద్వారా విశ్వవిద్యాలయం స్వయంపోషక విశ్వ విద్యాలయంగా మార్చేందుకు కృషి చేస్తాం.

ప్ర : కొత్తగా మరో కళాశాల జెఎన్‌టియు పరిధిలోకి చేరనుందా ?

విసి: చిత్తూరు జిల్లాలోని కళాహస్తిలో ఎండోమెంట్ పరిధిలోనున్న ఇంజనీరింగు కళాశాలను కూడా అనంతపురం జెఎన్‌టియు పరిధిలోకి తీసుకొచ్చే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వముంది. ఇప్పటికే అటువంటి ప్రక్రియ ప్రారంభమైంది. అధికారిక ఉత్తర్వులు ఇంకా రావాల్సి ఉంది. ఈ ఏడాది కౌన్సిలింగులోనే ఆ మార్పు కనిపిస్తోంది. జెఎన్‌టియు అనంతపురం పరిధిలోకి ఈ ఏడాది కొత్త కళాశాల రాబోతోంది.

ప్ర: విశ్వవిద్యాలయం పరిధిలో ప్లేస్‌మెంట్స్ పెంచేందుకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

విసి: ప్రతి ఇంటిలో ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. ఆ దిశగానే సాంకేతిక విద్యను అందివ్వడంతోపాటు నైపుణ్యం పెంచేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు నడుస్తున్నాయి. ఇవే కాకుండా కియా, జెఎన్‌డబ్లు సంస్థలతో ఒప్పందాలు జరిగాయి. మరికొన్ని సంస్థలతో ఒప్పందాల కోసం ప్రయత్నాలు చేస్తున్నాం.

ప్ర: మౌలిక సదుపాయల కల్పనకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

విసి: మౌలిక సదుపాయల మెరుగుదలపైనా దృష్టి సారించాం. ఓటిటిఆర్ఐలో నడుస్తున్న ఫార్మసీ కళాశాలకు ఇప్పటి వరకు పాత భవనంలో ఉంది. అక్కడ రూ.20 కోట్లతో నూతన భవన నిర్మాణంతోపాటు హాస్టల్ వసతి కల్పించే ఏర్పాట్లు జరుగుతున్నాయి. పులివెందులలోనూ రూ.25 కోట్లతో నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇప్పటి వరకు కేంద్రీయ విశ్వవిద్యాలయానికి తాత్కాలిక భవనం కింద ఇచ్చిన భవనాన్ని ఈ ఏడాది స్వాధీనం చేసుకోనున్నాం. అక్కడ ఎంబిఎ కళాశాలను ఏర్పాటు చేయనున్నాం.

ప్ర: పరిశోధనలు ఏ విధంగా నడుస్తున్నాయి ?

విసి : పరిశోధనలపైనా ప్రత్యేకంగా దృష్టి పెట్టాం. ఆయా విభాగాలన్నింటికీ అధ్యాపకులకు పరిశోధనల కోసం గ్రాంటు కేటాయించియున్నాం. మొత్తంగా పరిశోధనల కోసం వివిధ సంస్థల నుంచి ఏడు కోట్ల రూపాయల వరకు నిధులు అందుబాటులో ఉన్నాయి. వాటి ద్వారా అవి నడుస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేస్తున్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో విశ్వవిద్యాలయం నాలెడ్జ్ పార్టినర్‌గా ఉంటుంది.

జీవనియంత్రణ మందులతో

తక్కువ ఖర్చుతో తెగుళ్ల నివారణ

బిసి ల్యాబ్ ఎడిఎ సుంకర ప్రతాప్

ప్రజాశక్తి-అనంతపురం



సుంకర ప్రతాప్

అనంతపురం జిల్లా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న జీవనియంత్రణ ప్రయెగశాలలో ఉత్పత్తి చేస్తున్న ట్రైకోడర్మా విడిడి, సుడోమెనోస్ ద్వారా రైతుల పంట పొలాల్లో తెగుళ్లను నివారించవచ్చని జీవనియంత్రణ ప్రయెగాశాల సహయ సంచాలకులు సుంకర ప్రతాప్ పేర్కొన్నారు. అనంతపురం జిల్లా కేంద్రంలో వ్యవసాయశాఖ అధ్వర్యంలో జీవనియంత్రణ ప్రయోగశాలను 1998 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ల్యాబ్ ద్వారా రాయలసీమ జిల్లా రైతులకు తక్కువ ఖర్చుతో జీవనియంత్రణ పురుగుమందులు ఉత్పత్తి చేసి అందించడం జరుగుతుందని అన్నారు. ఖరీఫ్, రబీ సీజన్‌లో వ్యవసాయశాఖ ద్వారా అమలు చేసున్న పొలంబడి ఇతర ప్రభుత్వ పథకాలకు కూడా రాయితీపై సరఫరా చేస్తామన్నారు. ట్రైకోడర్మా విత్తణ శుద్ధి మందు అన్నారు. ఇది శనగ, వేరుశనగ, కంది, పొద్దుతిరుగుడు, టమోటా, సోయాచిక్కుడు, చెరకు, పసుపు, గోదమ, అరటి, తమలపాకు, మిరప, వంగ, చీని లాంటి పంటలను అశించే కాయకుళ్లు, మెదలుకుళ్లు , మాగుడుతెగుళు, వేరుకుళ్లు, ఎండతెగుళ్లు, పసుపు కొమ్మకుల్లు అరికట్టేందుకు ఉపయుగపడుతుందన్నారు. సడోమేనాస్ ఫోరిసైన్స్ విత్తన శుద్ధి మందు ద్వారా వరి గోదుమ, పత్తి, మల్బరీ, దోస, అరటి, ఆపిల్, లాంటి మొక్కలకు పైభాగంలో వచ్చే తెగుళ్లను అరికడుతుందన్నారు. రైతులు తక్కువ ఖర్చుతో తెగుళ్ల పూర్తిగా నివారించుకోవచ్చున్నారు. అందులో భాగంగా అనంతపురం జిల్లా బిసి ల్యాబ్‌కు 2025 –26 ఆర్థిక సంవత్సరంలో ట్రైకోడర్మా విరిడి 40 వేలు కేజీలు లక్ష్యం నిర్ణయించగా ఇప్పటికే 36,327 కేజీలు ఉత్పత్తి చేసి అమ్మకాలు పూర్తి చేసినట్లు తెలిపారు. సూడో మెనాస్ ఫ్లోరిసెన్స్ 10 వేలు కేజీలు ఉత్పత్తి లక్ష్యం కాగా ఇప్పటికే 2,200 కేజీలు ఉత్పత్తి చేసి అమ్మకాలు పూర్తి చేసినట్లు తెలిపారు. తక్కువ సిబ్బంది ఉన్నా జిల్లా వ్యవసాయఅధికారిణి యు.ఉమామహేశ్వరమ్మ సహకారంతో జీవనియంత్రణ ప్రయెగవాలను అభివృద్ధి పథంలో నడుస్తున్నట్లు తెలిపారు.

బిసి ల్యాబ్

సీమ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర థామస్ మన్రో

ఆదర్శవంతమైన పాలన అందించిన బ్రిటీష్ దొర

జమిందారీ వ్యవస్థను రద్దు చేసి రైత్వారీ పద్ధతి అమలు

భారత సంస్కృతి పట్ల భక్తి గౌరవాలు

తెలుగు భాష నేర్చుకున్న మహనీయుడు

ప్రజాశక్తి - గుత్తి

సున్నితమైన రాయలసీమ సమస్యలను మాటతో కాక సేవతో పరిష్కారం చేసి చూపిన అతికొద్దిమందిలో సర్ థామస్ మన్రో ఒకరు. పరాయి పాలకుడైనా సీమ ప్రజల నిజ జీవన స్రవంతితో కలిసిపోయి ఉదార స్వభావం చాటుకున్నారు మన్రో. 19వ శతాబ్దం తొలి దశలో నాటి రాయలు కీర్తిని మన్రో మరోసారి తలపించారు. సీమకు ఒక రూపు కూర్చి వ్యథలు తీర్చే ప్రయత్నంలో సీమ ఒడిలోనే తనువు చాలించారు మన్రో.

ప్రజా సేవకు ఎల్లలు, హద్దులు లేవని నిరూపించిన పరిపాలనాదక్షుడు సర్ థామస్ మన్రో. 18, 19 శతాబ్దాల్లో బ్రిటీష్ కంపెనీ పరిపాలనా బాధ్యతలు నిర్వర్తించడానికి భారతదేశానికి వచ్చిన వారిలో మన్రో పేరెన్నికగన్నవాడు. రాయలసీమ ప్రజల బాగోగుల కోసం అంకిత భావంతో సేవలందించి ఆదర్శ పురుషుడయ్యారు. ప్రజలకు ఎంతో ఆత్మీయతతో మహోన్నతమైన సేవలందించి తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయులుగా సజీవంగా నిలిచిపోయారు మన్రో.

సర్ థామస్ మన్రో (ఫైల్ ఫొటో)

1807వ సంవత్సరంలో దత్త మండలాలకు ప్రిన్సిపల్ కలెక్టర్‌గా వచ్చిన మన్రో రాయలసీమలో చెల్లాచెదురుగా ఉన్న తెలుగు ప్రాంతాలను 4 జిల్లాలుగా ఏర్పాటు చేయడంతో పాటు వాటిని విభజించి రాయలసీమ స్వరూపాన్ని తీర్చిదిద్దారు. ఆయన కార్యాలయం ఆనాడు అనంతపురంలో ఉండేది. దత్త మండలాలను 37 తాలూకాలుగా విభజించారు. బళ్లారి, కోడికొండ, సిద్దవటంలలో ఉన్న కలెక్టర్ కార్యాలయాలను పునర్వ్యవస్థీకరించి కోడికొండను బళ్లారి జిల్లాలో కలిపి సిద్దవటంలో ఉన్న కార్యాలయాన్ని కడపకు మార్చి కడప జిల్లాగా రూపొందించారు. అనంతపురం, ధర్మవరం, పెనుకొండ, మడకశిర, హిందూపురం సబ్ డివిజన్లను బళ్లారి ప్రాంతం నుంచి వేరు చేసి అనంతపురంలో ఏర్పాటు చేశారు. అప్పటికే పెద్ద జిల్లాగా ఉన్న కడప జిల్లా నుంచి కంభం, దూపాడు, కోవెలకుంట్ల ప్రాంతాలను వేరు చేసి కర్నూలు జిల్లాగా మార్చారు. కడప జిల్లా నుంచి వాయల్పాడు, మదనపల్లె ప్రాంతాలను ఉత్తర ఆర్కాట్‌లోని మరికొన్ని ప్రాంతాలను కలిపి చిత్తూరు జిల్లాగా ఏర్పాటు చేశారు. జమిందారీ వ్యవస్థను రద్దు చేసి రైతులకు ఉపయోగకరంగా ఉండేందు వీలుగా రైత్వారీ పద్ధతిని ఆయన తన రెవెన్యూ విధానంగా రూపొందించారు. ఇది మన్రో విధానంగా చరిత్ర ప్రసిద్ధికెక్కింది. పంట కాలువలు, బావుల నిర్మాణానికి హితోధికంగా ప్రభుత్వ ధన సాయం అందించారు. బీడు పడ్డ చెరువుల్లో పూడిక తీత పనులు చేపట్టారు. గండ్లు పడ్డ చెరువులకు మరమ్మతులు చేయించారు. అతను ఏ గ్రామనికి వెళ్లినా ఆ గ్రామ ప్రజలలో మొక్కలు నాటించి వనాలు పెంచమనేవాడు. అందుకు ఆయన పారితోషికాలు సైతం ఇచ్చేవాడు.

మన్రో సత్రం

ఈయన కలెక్టర్‌గా ఉన్నప్పుడు రాయలసీమలోని ప్రజలు కరువు కాటకాలతో తల్లడిల్లిపోతుంటే వారి బాధను చూడలేక ఉన్నతాధికారుల అనుమతి కోసం నిరీక్షించక అన్ని చర్యలు తీసుకున్నారు. సీమలో అస్తవ్యస్తంగా ఉన్న న్యాయ వ్యవస్థతో పాటు పోలీసు యంత్రాంగాన్ని కట్టుదిట్టం చేసి సక్రమ పద్ధతిలో రూపొందించారు. జిల్లా, తాలూకా ప్రాంతాల్లో పాఠశాలలు ఏర్పాటు చేశారు. భారత సంస్కృతి పట్ల మన్రోకి ఎనలేని భక్తి గౌరవాలు ఉండేవి. తెలుగు వారితో సన్నిహిత సంబంధాలు పెంపొందించుకున్న ఆయన తెలుగు రాయడం, చదవడం, మాట్లాడడం నేర్చుకున్నారు. తెలుగు జిల్లాలో పని చేసే ప్రతి బ్రిటీష్ అధికారి తెలుగు భాషని ఖచ్చితంగా నేర్చుకోవాలి అనే నిబంధన సైతం పెట్టారు. ఫలితంగా ప్రజలు తమ బాధలు ఏమి చెబుతున్నారనే విషయం అధికారులకు,


మన్రో సమాధి

అధికారులు ఏం మాట్లాడుతున్నారనే విషయం ప్రజలకు అర్థమయ్యేది. తద్వారా సమస్యలు త్వరగా పరిష్కారమయ్యేవి. పరాయి దేశీయుడైన మన్రో రాయలసీమ రైతులు, ప్రజల కష్టాలను చూసి ఆ కష్టాలు తానే స్వయంగా అనుభవిస్తున్నట్లు ఆయన నిత్యం చలించిపోయేవారు. ఆయన కింద పని చేసే అధికారులు మన్రోపై ఈర్ష్య చెంది మన్రో అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాడని బ్రిటీష్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న రాయలసీమ వాసులు బ్రిటీష్ ఉన్నతాధికారుల చర్య పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

మన్రో నిర్మింపజేసిన గృహం ఒకటి నేటికీ గుత్తి పట్టణంలో ఉంది. ఆయన అధికారిక పర్యటనకు వచ్చిన ప్రతిసారీ అధికారులతో చర్చలు జరిపేవారు. ప్రస్తుతం ఆ విడిది గృహాన్నే మన్రో సత్రంగా పిలుస్తున్నారు. ఇది కూడా కొంత వరకూ శిథిలావస్థకు చేరుకుంది. మహోన్నత వ్యక్తి అయిన సర్ థామస్ మన్రో కర్నూలు జిల్లా పత్తికొండ ప్రాంతంలో పర్యటిస్తున్నప్పుడు 'కలరా' వ్యాధి సోకి బాధపడుతూ తిరుగు ప్రయాణంలో గుత్తి పట్టణానికి రాగా 1827 జూలై 6వ తేదీ గుత్తిలోనే తుది శ్వాస విడిచారు. మరుసటి రోజు అనగా 7వ తేదీ మన్రో పార్థివ దేహాన్ని గుత్తి కోట సమీపంలో సమాధి చేశారు. దీన్ని పునరుద్ధరించక పోవడం వల్ల సగ భాగం శిథిలమైపోయింది. అతని సమాధి వద్దనే ఆ కాలంలో మరణించిన ఆంగ్లేయుల ఉద్యోగుల సమాధులు కూడా ఉన్నాయి. పురావస్తు శాఖ వారు వాటిని స్వాధీనం చేసుకున్నారే కానీ మన్రో సమాధిని పునరుద్ధరించలేకపోయారు. రాయలసీమ ప్రజలకు ఎనలేని సేవలు అందించిన ఆయన(మన్రో) స్మృతికి చిహ్నంగా సమాధిని పునరుద్ధరించాలి. ఆయన సేవలు అందరికీ ఆదర్శ ప్రాయం కావాలి. ఆయన పాలన నేటి పాలకులకు గురుబోధ కావాలి.

ఖనిజసంపదల నిలయం 'అనంత' ..!

అనంతపురం జల్లా అంటే కరువుకు నిలయంగా పిలుచుకుంటున్నప్పటికీ భూగర్భంలో మాత్రం అనంతమైన సంపదలను కలిగుంది. బంగారం, వజ్రాలు, ఇనుప ఖనిజం లైమ్ స్టోన్, క్వార్జ్ ఇలా రకరకాలైన విలువైన ఖనిజ సంపద అనంతపురం జిల్లా భూగర్భంలో దాగుంది. ఈ ఖనిజ సంపద ఆధారంగా పరిశ్రమలు నెలకొల్పేందుకు వీలున్నా పాలకుల దృష్టి లేక ఇప్పటికీ పేద జిల్లాగానే ఉండిపోయిందన్న విమర్శ ఉంది.

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

బంగారం

ఉమ్మడి అనంతపురం జిల్లా పరిధిలోని రామగిరి మండలంలో బంగారు నిక్షేపాలున్నాయి. ఈ విషయం స్వాతంత్ర్యానికి పూర్వమే గుర్తించి వెలికితీసే పనులు సాగాయి. మధ్యలో అవి ఆగిపోయాయి. తిరిగి ప్రారంభిస్తామన్న ప్రకటనలు వెలువడుతున్నప్పటికీ పాలకుల శ్రద్ధ లేక పనులు మూతపడి ఉన్నాయి. ఇవి కాకుండా జిల్లాలోని ఇతర ప్రాంతాల్లోనూ కొత్తగా గుర్తించినట్టు ప్రచారం నడుస్తోంది.

వజ్రాల గని

జిల్లాలో అనేక ప్రాంతాల్లో కింబర్‌లైట్ పైప్స్ ఉన్నట్టుగా పరిశోధనాల్లో తేల్చారు. అనేక సంస్థలు ఇప్పటికే అధ్యయనం చేసి తవ్వకాలకై దరఖాస్తులు చేసుకున్నాయి. ప్రధానంగా ఉరవకొండ ప్రాంతంలో ఈ ఖనిజాలు అధికంగా ఉన్నట్టు గుర్తించారు. వజ్రకరూరు, కనగానపల్లి, కళ్యాణదుర్గంలోని తిమ్మసముద్రం ప్రాంతాల్లో ఈ ఖనిజ నిపేక్షాల ఆనవాళ్లు ఉన్నాయి

విలువైన ఇనుప ఖనజం

రాయదుర్గం ప్రాంతంలో విలువైన ఇనుప ఖనిజం ఉంది. డీ.హీరేహళ్ మండలంలోని ఓబుళాపురం, మలప నగుడి, హెచ్.సిద్దాపురం గ్రామాల పరిధిలో విలువైన ఇనుప ఖనిజముంది. ఇది వరకే ఈ ఖనిజాన్ని పెద్దఎత్తున తవ్వి విదేశాలను తరలించి వేలాది కోట్లు ఒకరే వెనకేసుకన్న ఘటనలు చోటు చేసుకున్నాయి. ఇప్పటికీ ఈ ఖనిజం నిలువలు ఇక్కడున్నాయి. దీన్ని వైజాగ్ స్టీల్ పరిశ్రమకు కేటాయించాలన్న డిమాండ్ ఉంది. కాని పాలకులు ప్రభుత్వ రంగం సంస్థలకు కాకుండా ప్రయివేటు వ్యక్తులకు కేటాయించడానికి మొగ్గుచూపుతుండటం గమనార్హం.



ఇతర ఖనిజ సంపద

లైమ్‌స్టోన్, డొలమైట్, అస్‌బెస్టాస్ వంటి ఖనిజాలు తాడిపత్రి ప్రాంతంలో విరివిగా ఉన్నాయి. వీటి ఆధారంగా ఇప్పటికే కొన్ని సిమెంటు పరిశ్రమలు ఇక్కడ ఏర్పాటై ఉన్నాయి. ఇవి కాకుండా డీ.హీరేహళ్, గుత్తి, గుంతకల్లు, చెన్నే కొత్తపల్లి ప్రాంతాల్లో క్వార్జ్ ఉంది. యాడికి, పెద్దవడుగూరు సీటైట్ ఉండగా, అనేక ప్రాంతాల్లో గ్రానైట్ ఉంది. ఇలా విలువైన ఖనిజ సంపద ఉన్నా ప్రయివేటు వ్యక్తులకు లాభాలు చేకూరుతున్నాయి. తప్ప సామాన్యులకు చేకూరుతున్న ప్రయోజనం లేదు.

అంకితభావంతో!! క్రమశిక్షణ !! ఉన్నత విద్యతో!!

గోల్డెన్‌బెల్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్

1 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు

మెయిన్ రోడ్, ఆత్మకూరు గ్రామం & మం॥, అనంతపురం జిల్లా. సెల్ : 9493345463. Recognised by Govt. of A.P.

ఏకాగ్రత పెంపొందే కొద్ది ఎక్కువ విజ్ఞానాన్ని ఆర్జించవచ్చు. ఎందుకంటే ఏకాగ్రతే విజ్ఞాన సముపార్జనకు ఏకైక మార్గం - స్వామి వివేకానంద

ఆహ్లాదకరమైన వాతావరణంలో స్కూల్ క్యాంపస్

మా స్కూల్ 10 వతరగతి టాపర్స్ - 2025

P. JAHNAVI 526/600
L. HEMANTH 445/600

మా పాఠశాల ప్రత్యేకతలు :-

- అనుభవము, అంకితభావము కలిగిన ఉపాధ్యాయ బృందంతో చక్కటి విద్యాబోధన.
- ప్రశాంతమైన వాతావరణం మరియు పచ్చని చెట్ల మధ్య విద్యాబోధన.
- అధునాతనమైన కంప్యూటర్ విద్యాబోధన.
- Maths, science and English Grammer, Special Coaching ఇవ్వబడును.
- Good Hand Writing Special Coaching
- విద్యార్థినీ, విద్యార్థులందరికీ యోగా, (ధ్యానం) మరియు సూర్య నమస్కారాలు నిత్యము చేయించబడును.
- మన సాంప్రదాయము మరచిపోకుండా విద్యార్థినీ, విద్యార్థులందరికీ భగవద్గీత శ్లోకాలు నేర్పించబడును.
- Practical based Learning with Project Works, Field Trip Labs & Libraries

95 % ఉత్తీర్ణత

ప్రజాశక్తి 45 వార్షికోత్సవం

Golden Bells
E.M. High School
Atmakur.

కె.వెంకట్రామి రెడ్డి
డైరెక్టర్

కె. రమాదేవి
కరస్పాండెంట్



ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవం శుభాకాంక్షలు...

ప్రతి అక్షరం ప్రజల పక్షం అంటూ పత్రికా రంగంలో అంచెలు అంచెలుగా ఎదుగుతూ పాఠకుల ఆకాంక్షలకు అనుగుణంగా మారుతూ రైతులు,కార్మికులు ప్రజాసమస్యలు వెలుగు లోకి తెస్తూ ప్రజల పక్షాన నిలుస్తున్న ప్రజాశక్తి తెలుగు దిన పత్రిక 45వ వార్షికోత్సవం సందర్భంగా ప్రజాశక్తి సంస్థకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజాశక్తి మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ ....

సూర్య కృష్ణారావు
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్

NARAYANA ENGINEERING COLLEGES

NELLORE I GUDUR (AUTONOMOUS)

NARAYANA PHARMACY COLLEGE

NELLORE

Dr. P. NARAYANA
FOUNDER

BUILDING BRILLIANT CAREERS

ENGINEERING COURSES

S. NO	PROGRAM	BRANCH
1	B.TECH	CSE
2		CSE - AI&ML
3		CSE - AI
4		CSE - AI&DS
5		ECE
6		EEE
7		MECHANICAL
8		CIVIL
9	MBA	
10	MCA	
11	M.TECH	CSE

CONSISTENT PLACEMENT RECORD

2025 Batch: 600+ Offers Received & Still Counting...

Total No. of Companies: 50+ YOP 2024

Highest Salary Package: 14 LPA YOP 2024

49 OFFERS Infosys | 40 OFFERS cognizant | 74 SHORTLISTS tcs | 233 OFFERS Delphi - TVS Technologies | 70 OFFERS FACE Prep | 64 OFFERS nickundh

..AND MANY MORE

PHARMACY COURSES

- B. PHARMACY
- PHARM D
- M. PHARMACY

OUR PLACEMENTS(2024-25)

31 CorroHealth | 07 SONIKS | 30 (Divis) | 08 Krebs Biochemicals & Industries Ltd | 39 agshealth

EAPCET CODE NRNP

For Admissions Contact

Nellore : Narayana Avenue, Muthukur Road, Nellore (Dist)
Ph: 9392901058, 51, 57
e-mail : principal@necn.ac.in | www.necn.ac.in

Gudur : Dhurjati Nagar, Gudur, Tirupati (Dist)
Ph: 9392901058, 52, 59
e-mail : principal@necg.ac.in | www.necg.ac.in

Pharmacy : Narayana Medical College Campus, Chitha Reddy Palem, Nellore
9392901060, 9392901053, 8309999600

ప్రజాశక్తి విజ్ఞప్తి ...

ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.

సెల్ నెం: 94900 99313, 316

స్థానిక వార్తల కోసం ప్రజాశక్తి చందా దారులుగా చేరండి.
9490099656, 9490099321 నెంబర్లను సంప్రదించండి.

జీవనియంత్రణ ప్రయోగశాల - అనంతపురం.(బయోలాజికల్ కంట్రోల్ లెబోరేటరి).

హెచ్.పి.గ్యాస్ గోడౌన్ ప్రక్కన, బుడ్డప నగర్,
అనంతపురం. ఫోన్ : 08554 - 231713

ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..

పంట పొలాల్లో రైతుకు నష్టం కలుగచేయు తెగుళ్లతో పాటు మేలు కలుగచేయు శిలీంధ్రాలు, బ్యాక్టీరియా, సూక్ష్మజీవులు కూడా ఉన్నాయి. కాని రైతులు అవగాహన లోపంతో నష్టం కలుగజేయు హెచ్చు విషప్రయోగం గల రసాయన మందులను పిచికారి చేయడం వల్ల ప్రకృతిలో లభ్యమగుచున్న మేలు చేయుచున్న శిలీంధ్రాలు, బ్యాక్టీరియాలు, సూక్ష్మజీవులు చనిపోయి సమతుల్యత లేకుండా వాతావరణ కాలుష్యం ఏర్పడుచున్నది.కావున రైతులు తెగుళ్లను నిరోధించు జీవ రసాయనాలు పొలంలో వాడినచో తెగుళ్లను తక్కువ ఖర్చుతో నివారించి నాణ్యమైన దిగుబడులను పొందవచ్చును. ఈ పరిస్థితులతో రైతులకు అవసరమైన జీవరసాయన మందుల ఉత్పత్తి చేయుటకు 1998 సంవత్సరంలో అనంతపురం జీవనియంత్రణ ప్రయోగశాల ఏర్పాటు చేయడం జరిగింది.ఈ జీవనియంత్రణ ప్రయోగశాల నందు క్రింద కనబరిచిన జీవరసాయనాలు ఉత్పత్తి చేయబడుచున్నవి.

ట్రైకోడెర్మావిరిడి :

ట్రైకోడెర్మా విరిడి వివిధ పైర్ల పెరుగుదలకు సహకరించే మిత్రశిలీంధ్రము ఇది అన్ని భూములలో సాధారణముగా ఉండే జీవకణాలను విభజించుచు మొక్కల పై పెరుగు హానికరమైన శిలీంధ్రములను అదుపులో ఉంచును. మరియు విషపూరిత కణములను ఉత్పత్తి చేసి విత్తనములపై పొర మాదిరిగా ఏర్పడి కవచమువలె ఉండి భూమిలో పెరుగు హానికరమైన శిలీంధ్రముల నుండి రక్షించును. దీనిని భూమిలో ప్రవేశ పెట్టినపుడు ఈ క్రింది విధముగా ఉపయోగపడును.

1) నిర్ధిరించిన తెగుళ్ళను సమర్థవంతముగా అరికటును.
2) విత్తనము నుండి కాని భూమి నుండి కాని సోకే తెగుళ్ళను అరికట్టుటకు కావలసిన రోగ నిరోధక శక్తినిచ్చును.
3) ఈ శీలాంధ్రము నులి పురుగులు అభివృద్ధికాకుండా వేయును.

రోగ నిర్మూలన: కాయకుళ్ళు, మొదలుకుళ్ళు, మాగుడు తెగులు, వేరు కుళ్ళు, కాండలము కుళ్ళు, ఎండు తెగలు, పసుపు కొమ్మ కుళ్ళు

పంటలు: శనగ, వేరుశనగ, కంది, ప్రొద్దుతిరుగుడు, టోమాటో, సోయాచిక్కుడు, చెరుకు, పసుపు, గోదుమ, ఆవాలు, వరి, ఉల్లి, అరటి, తమలపాకు, వంగ, మిరప, యాలకలు, చీని, కాలిఫ్లవర్, ప్రత్తి, దోస మరియు పండ్లతోటలు. ఉపయోగించు విధానములు మరియు మోతాదు:

విత్తన శుద్ధి : 1కేజి విత్నమునకు 10గ్రాముల మందుతో విత్తన శుద్ధిచేసి వెంటనే విత్తుకొనవచ్చును.

భూమిలో చల్లు విధానము: 100 కేజిల మెల్లని పశువుల ఎరువులలో 4 కేజిల పాడి మందు మరి యువేపచెక్క 10 కేజీలు కలిపి నీడలో వారము రోజులు నీళ్ళు చిలకరించి తెల్లటి బూజు వచ్చిన తరువాత ఒక ఎకరా భూమిలో చల్లవలెను.

ఉత్పత్తి నుండి 6 మాసములోపు వాడకము శ్రేష్టము

సూడో మోనాస్ ఫ్లోరెసెన్స్

సూడోమోనాస్ ఫ్లోరెసెన్స్ బాక్టీరియా జాతికి చెందిన జీవిన క్రిమినాశిని. ఈ బాక్టీరియా మొక్క వేర్లపై 'అసీటిన్' అనే కార్బోహైడ్రేట్‌లో కవచం ఏర్పరచి, యాంటిబయాటిక్స్‌ను ఉత్పత్తి చేసి పంటలను నష్టపరిచే శిలీంధ్రాలను నశింప చేస్తుంది. ఈ బాక్టీరీయా పంట పెరుగుదలకు కూడా తోడ్డడుతుంది.

రోగ నిర్మూలన: నేల ద్వారా సంక్రమించే తెగుళ్ళను మరియు మొక్కల పై భాగాలలో వచ్చే తెగుళ్ళను సమర్థవంతంగా అరికడుతుంది. అగ్గి తెగులు, పాడుతెగులు, సిగటోకా తెగులు, మాగుడు తెగులు, ఆకుమచ్చ తెగుళ్ళను అరికడుతుంది.

పంటలు: వరి, గోదుమ, ప్రతి, కూరగాయలు, వేరుశనగ, దోస, గోరుచిక్కుడు, అరటి, ఆపిల్, కుసుమ, పొగాకు, మల్బరీ, మరిము ఇతర పండ్ల తోటలు ఉపయోగించి విధానము మరియు మోతాదు.

విత్తన శుద్ధి: 1 కిలో విత్తనమునకు 10 గ్రాముల చొప్పన విత్తన శుద్ధి చేయాలి.

పిచికారి: ఏకరానికి ఒక కిలో/చొప్పున 1 లీటరు నీటికి 5 గ్రాముల చొప్పున పిచికారి చేయాలి.

భూమిలో చల్లే విధానం: ఒక ఎకరానికి రెండు కిలోల మందును 100 కిలోల పశువుల ఎరువుతో కలిపి, అప్పుడప్పుడు నీరు చిలకరిస్తూ, కలియబెడుతూ 3వారాల తరువాత వాడాలి.

ఉత్పత్తితేది నుండి 6 మాసములోపు వాడకము శ్రేష్టము

జీవనియంత్రణ ప్రయోగశాల,
హెచ్.పి. గ్యాస్ గోడౌన్ పక్కన, బుడ్డప్ప నగర్,
అనంతపురం-515001, ఫోన్ : 08554-231713
వ్యవసాయ శాఖ, అంధ్రప్రదేశ్,

ఎస్.ప్రతాప్ (FAC)

సహాయ వ్యవసాయ సంచాలకులు,
జీవనియంత్రణ ప్రయోగశాల,
అనంతపురం.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం

శ్రీమతి యు.ఉమామహేశ్వరమ్మ గారు

జిల్లా వ్యవసాయ అధికారిణి, అనంతపురం జిల్లా

ఈ జీవకారకాలు వాడుట వలన రైతులు తక్కువ ఖర్చుతో పురుగులు, తెగుళ్లను సమర్ధవంతంగా అదుపులో ఉంచడమే కాకుండా వాతావరణ సమతుల్యతను కూడా కాపాడి నాణ్యమైన దిగుబడులను పొందవచ్చును. జీవ నియంత్రణ పురుగుమందులు, జీవకారకాల సమాచారం కోసం మా చిరునామాను సంప్రదించవచ్చు.

హెచ్.పి.గ్యాస్ గోడౌన్ ప్రక్కన, బుడ్డప్ప నగర్, అనంతపురం.ఫోన్:08554-231713